


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 29-08-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 41 సంచిక : 328 పేజీలు : 8 వెల : 1 రూపాయి

సుపరిపాలన, పేదల అనుకూల పథకాలపై

## ముఖ్యమంత్రులతో ప్రధాని భేటీ!



### ఉప ముఖ్యమంత్రులూ ఈ సమావేశానికి హాజరు

దిల్లీ: త్వరలో జరగనున్న వివిధ రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు, 2019 లోక్‌సభ ఎన్నికల కార్యాచరణపై దృష్టి పెట్టిన భారతీయ జనతా పార్టీ అందుకు కసరత్తు ప్రారంభించింది. ఈ మేరకు ఎన్నికల వ్యూహాలపై చర్చించేందుకు ప్రధాని నరేంద్రమోదీ, భాజపా అధ్యక్షుడు అమిత్‌షా, పార్టీ పాలిత రాష్ట్రాల 15 మంది ముఖ్యమంత్రులతో సమావేశమయ్యారు. ప్రధాని నివాసంలో జరుగుతున్న ఈ భేటీకి 15 రాష్ట్రాల సీఎంలు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎన్నికల కార్యాచరణ సహా ఆయా తరువాయి 2లో..




## ఎన్ఏఓబి నిర్వాసిత కుటుంబాలకు ఉద్యోగాలు



విశాఖపట్నం: నేవల్ ఆల్టర్నేషన్ ఆర్గనైజేషన్ బేసిన్ (ఎన్ఏఓబి) ప్రాంతంలోని గ్రామాల నిర్వాసిత కుటుంబాల వారికి పూర్తి న్యాయం చేసేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బేసిన్ ప్రాంతంలో తరువాయి 2లో..

## డీఎంకే అధ్యక్షుడిగా స్టాలిన్ ఏకగ్రీవం

- 50 ఏళ్ల తర్వాత అధ్యక్షుడి మార్పు
- సంబరాల్లో డీఎంకే నేతలు, కార్యకర్తలు



చెన్నై: సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన డీఎంకేలో 50 ఏళ్ల తర్వాత అధ్యక్షుడి మార్పు జరిగింది. మంగళవారం జరిగిన పార్టీ సర్వసభ్య సమావేశంలో డీఎంకే అధ్యక్షుడిగా కరుణానిధి కుమారుడు ఎం.కె.స్టాలిన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి అన్బళగన్ ప్రకటించారు. పార్టీ కోశాధికారిగా దురై మురుగన్ ఎన్నికయ్యారు. స్టాలిన్ ఎన్నికతో డీఎంకే శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు. పార్టీ కార్యాలయం వద్ద బాణాసంచా కాల్చి నినాదాలు చేస్తున్నారు.

**వ్యూహాత్మకంగా పావులు కదిపిన స్టాలిన్**

యాభై ఏళ్లపాటు డీఎంకే పార్టీ అధ్యక్షుడిగా కొనసాగిన కరుణానిధి కన్నుమూసిన అనంతరం చోటు తరువాయి 2లో..



## రజత సింధు

చరిత్ర సృష్టించిన భారత స్టార్ షట్లర్

వార్త 2వ పేజీలో




## క్షేత్రస్థాయిలో కష్టపడే వారిని గుర్తించే ప్రభుత్వం

రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం: క్షేత్రస్థాయిలో కష్టపడే వారిని తమ ప్రభుత్వం తప్పక గుర్తిస్తుందని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వుడా చిల్డ్రన్ ఎరీనాలో అంగన్‌వాడీ టీచర్ల, ఆయాలు, ఆశా వర్కర్లు, హెూమ్ కార్డులు, సాధికారిక మిత్రలు, సర్వశిక్షా అభియాన్ డేటా ఎంట్రీ ఆపరేటర్లు నిర్వహించిన ఆత్మీయ అభినందన సభ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పల్లకిలో వెళ్లే వారినే కాకుండా మోసే వారిని, తాజ్ మహల్ నిర్మాణానికి బెడ్డలు మోసిన కూలీలను కూడా గుర్తించాలనేది తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఆ ఉద్దేశ్యంతోనే క్షేత్రస్థాయిలో నిరంతరం కష్టపడుతూ ప్రజలకు సేవలు అందజేసే అంగన్‌వాడీ టీచర్ల, ఆయాలు, ఆశా వర్కర్లు, హెూమ్ కార్డులు, సాధికారిక మిత్రలు, సర్వశిక్షా అభియాన్ డేటా ఎంట్రీ ఆపరేటరులకు జీతాలు పెంచామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పుల్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు తరువాయి 2లో..



## ఉపాధ్యాయులకు ఊరట

ఏకీకృత ఆదేశాలు కొట్టేసిన హైకోర్టు



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ నిబంధనలను హైకోర్టు కొట్టివేసింది. పంచాయతీ రాజ్, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఒకే సర్వీస్ నిబంధనలను వర్తింప జేస్తూ.. ప్రభుత్వం 2017లో తెచ్చిన రాష్ట్రపతి ఉత్తర్వులు చెల్లవని హైకోర్టు మంగళవారం తీర్పు ఇచ్చింది. ఉపాధ్యాయుల ఏకీకృత నిబంధనలను సవాల్ చేస్తూ ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం గతంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా బదిలీలు, పదోన్నతులు, ఇతర ప్రయోజనాలు కల్పించాలని, ఉపాధ్యా యులందరికీ ఒకే సర్వీస్ నిబంధనలు అమలు చేయాలని పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు చాలా కాలంగా ఆందళన చేస్తున్నారు. ఈ తరువాయి 2లో..






# జగన్ ప్రజా సంకల్ప యాత్రకు ప్రజల నీరాజనాలు



అచ్యుతాపురం: వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్రకు అచ్యుతాపురం మండలంలో మహిళలు, వైకాపా శ్రేణులు, అభిమానులు అడుగడుగునా స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టారు. కొండకర్ల జంక్షన్

## అచ్యుతాపురంలో ముగిసిన పాదయాత్ర

నుండి ప్రారంభమైన పాదయాత్రలో ఆయనతో పలువురు సెల్ఫీలు దిగారు. యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త యు.వి. రమణమూర్తి రాజు (కన్నబాబు) ఆధ్వర్యంలో జరిగిన పాదయాత్రలో ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పట్టారు. జగన్మోహన్ రెడ్డి పెళ్లి రోజు సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. పాదయాత్ర హరిపాలెం, అంతకాపల్లి, తిమ్మరాజుపేట మీదుగా మునగపాక మండలం తిమ్మరాజుపేట వరకు సాగి మధ్యాహ్నంతో పాదయాత్ర ముగిసింది. పాదయాత్రలో వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రగడ నాగేశ్వరరావు, వైకాపా జిల్లా రూరల్ యువజన అధ్యక్షుడు లాలం రాంబాబు, వైకాపా నాయకులు యువి సుకుమార్ వర్మ తేజ, దేశంశెట్టి శంకరరావు, నర్మాల కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# రజత సింధు

జకర్తా: భారత అగ్రశ్రేణి బ్యాడ్మింటన్ క్రీడాకారిణి, తెలుగు తేజం పీవీ సింధు మరోసారి ఫైనల్‌ను అధిగమించలేకపోయింది. దీంతో ఇండోనేషియా వేదికగా జరుగుతోన్న 18వ ఆసియా క్రీడల్లో సింధు రజతంతోనే సరిపెట్టుకుంది. ఫైనల్లో సింధు ప్రపంచ నంబర్‌వన్ క్రీడాకారిణి తై జు యింగ్(చైనీస్ తైపీ) చేతిలో రెండు వరుస గేమ్‌ల్లో ఓడి ఘోర పరాజయాన్ని మూటకట్టుకుంది. ఫైనల్స్‌లో సింధు ప్రత్యర్థికి ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. ఆట ప్రారంభం నుంచి వెనుకంజలోనే ఉంది. తొలి గేమ్ 0-5తో వెనుకంజలో ఉన్న సింధు ఆ తర్వాత కాస్త పోరాడింది. కానీ, కోర్టులో అత్యంత వేగంగా కదిలే తైజు కదలికలను సింధు అర్థం చేసుకోలేకపోయింది. డ్రాప్ షాట్లు, స్మాష్లు ఆడుతూ తైజు... సింధును ఒత్తిడికి గురి చేసింది. దీంతో సింధు 13-21తో తొలి సెట్‌ను కోల్పోయింది. ఆ తర్వాత రెండో గేమ్‌ను బాగానే ఆరంభించిన సింధు అదే జోరును కొనసాగించలేకపోయింది. దీంతో రెండో గేమ్‌ను సింధు 16-21తో ఓడిపోయి మ్యాచ్‌ను చేజార్చుకుని రజతంతో సరిపెట్టుకుంది. ఇప్పటి వరకూ ఈ ఇద్దరూ 13 సార్లు తలపడగా 10సార్లు తైజుదే పైచేయి కావడం విశేషం. ఆసియా క్రీడల చరిత్రలో బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో రజతం సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా సింధు చరిత్ర సృష్టించింది.

## భీమిలి ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించిన టి.బి.కంట్రోల్ అధికారిణి

భీమునిపట్నం: భీమునిపట్నం సాధారణ తనిఖీల్లో భాగంగా జిల్లా టి.బి. కంట్రోల్ అధికారిణి డాక్టర్. వసుంధర భీమిలి ప్రభుత్వ ఆస్పత్రని సందర్శించారు. అనంతరం ఆమె విలేఖరులతో మాట్లాడారు. టి.బి వ్యాధి గ్రస్తులకు ప్రభుత్వం నూతన విధానాన్ని అమలు చేసిందని అన్నారు.

రోగులు చికిత్స పొందే కాలంలో ప్రతి నెలా ఐదువందల రూపాయులు వారి భోజన ఖర్చుల కు గానూ వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే క్షయ వ్యాధిని నయం చేసేందుకు బెడాక్లీన్ అనే మందును ప్రభుత్వం పరిచయం చేసిందని చెప్పారు. ఈ మందు ద్వారా వ్యాధి నయం చేయడానికి ఒక్కో రోగికి ఇరవై లక్షల రూపాయలు చొప్పున ఖర్చు అవుతుందని దానిని ప్రభుత్వమే భరిస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఇప్పటికే విశాఖలో ఆరు గురు రోగులకు ఈ విధానం ద్వారా వైద్యం అం దించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా భీమిలి ప్రభుత్వ ఆస్పత్రి పనితీరు, రోగులకు అందించే సేవలు, రక్త పరీక్షలు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో భీమిలి ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్య అదికారి దిద్దె .సిదార్థ్ కుమార్, డాక్టర్ కనకదుర్గ, సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి నిందితుడికి జీవిత ఖైదు..

రావికమతం : గంజాయి నిందితుడికి 14 ఏళ్ల జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా విధిస్తూ విశాఖ ఎంఎస్‌జె కోర్టు తీర్పు ఇచ్చిందని కొత్తకోట ఎస్సై డి.శేఖరం తెలిపారు. గొలుగొండ మండలం ఏటిగైరంపేట గ్రామానికి చెందిన సారిపల్లి నూకరాజు గత ఏడాది ఏప్రిల్‌లో ఏపిటిజి 2861 వ్యాన్‌లో 627 కిలోల గంజాయిని చింతపల్లి ఏజెన్సీ నుంచి రోలుగుంట మండలం పెదపేట, కొత్తకోట మీదుగా తరలిస్తున్నాడు. కొత్తకోట ధర్మతేజ పెట్రోల్ బంక్ దగ్గర పోలీసు తనిఖీల్లో గంజాయితో అతను పట్టుబడ్డాడు. నూకరాజుతో పాటు ఈ కేసుకు సంబంధించిన రోలుగుంట మండలం రత్నంపేట గ్రామానికి చెందిన బత్తిన సన్యాసిరావును పోలీసులు కూడా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును విశాఖపట్నం ఎంఎస్‌జె కోర్టు విచారణ చేపట్టింది. సారిపల్లి నూకరాజుపై నేరం రుజువు కావడంతో అతనికి కోర్టు 14 ఏళ్లు జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు. జరిమానా కట్టని పక్షంలో మరో ఏడాది అదనంగా జైలు శిక్ష అనుభవించాలని కోర్టు తీర్పు చెప్పినట్లు ఎస్సై తెలిపారు.

### భీమవరం, చుట్టుబంద గ్రామాల్లో
## పొలం పిలుస్తుంది

కొయ్యూరు :మండలంలోని భీమవరం, చుట్టుబంద గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయాధి కారిణి ఎస్.విజయలక్ష్మి రైతులకు విలువైన సలహాలు, సూచనలు చేశారు. భీమవరంలో నిర్వహిస్తున్న చంద్రన్న రైతుక్షేత్రం సందర్శించిన ఆమె వ్యవసాయాధికారిణి పత్తి పంటలో పేనుబంక, కొయ్యూరు తెల్లదోమ పట్టడం గమనించి పురుగుల నివారణకు వేపనూనె 5మిల్లీమీటర్లు నీటికి కలిపి మొత్తం 200 మీటర్ల ద్రావణం స్ప్రేయర్లు నాజిల్ యొక్క మొదలు వైపు నుండి పై వైపు పెట్టి స్ప్రే చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చరి చిట్టిబాబు, ఏఇఒ భారతి, రాజారావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సుభద్ర, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## అనంతగిరి పెదబిడ్డ రోడ్డు మరమ్మత్తు చేయాలని పెదబిడ్డ గ్రామస్తులు డిమాండ్

అనంతగిరి. పెదబిడ్డ పంచాయతీ పెదబిడ్డ గ్రామానికి వేసిన రోడ్డు మరమత్తు లకు గురయి ఎక్కడ పడితే అక్కడ గుంతలు కావడంతో ఆటోలలో ప్రయాణం చేయాలంటేనే ప్రాణం గుప్పెట్లోపెట్టుకొని భయాందోలనతో ప్రయాణం చేయవలసి వస్తుంది.

మండలంలో బొడ్డగెడ్డ జంక్షన్ నుండి పెదబిడ్డ వరకు సుమారుగా మూడు కి..మీ దూరం ప్రయాణం చేయాలంటే భయం వేస్తుందని ప్రధానమంత్రి సడక్ యోజన పథకంక్రింద రోడ్డు నిర్మాణం చేసి సుమారుగా 15 సం..అవ్వడంతో రోడ్డు పూర్తిగా పాడైపోయింది దీనితో ప్రయణకులకు ఇక్కట్లు తప్పడం లేదు అలాగే గర్భిణీలు బాలింతలు అయితే ఆరోగ్య పరీక్షలు నిమిత్తం ఆరోగ్య కేంద్రాలకు వెల్లలంటేనే వారు భయంతో బెదిరి పోతున్నారు ఏ క్షణానికి ఏమిజరుగుతుందో ఏమైపోతాదో అని భయాందోళన చెందుతున్నా మని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు మా ఆవేదనను అర్థం చేసుకుని రోడ్డు మర్రమత్తుపనులు చే పట్టాలని లేకపోతే ప్రాణ నష్టాలు జరిగే అవకాశాలు ఉన్నాయని తెలుగుదేశం పార్టీ నాయకులు బిడ్డ గంగులు కృష్ణబాబు టీడీపీ మండల అధ్యక్షులు బుజ్జి బాబు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజలు డిమాండ్ చేసారు.


## జీడి తోటల్లో జోరుగా గొప్పల పనులు

రోలుగుంట : జీడి తోటల్లో జోరుగా గొప్పల పనులు జరుగుతున్నాయి.మండలంలో వరి, చెరకు తర్వాత రైతు కుటుంబాలకు ఆదాయం తెచ్చి పెట్టేవి జీడితోటలే. ఏడాదికేడాది వీటి సాగు మండలంలో పెరుగుతుంది. గతేడాది 800 హెక్టార్లలో విస్తీర్ణంలో ఉండే ఈ తోటల పెంపకం ఈ ఏడాది 1000 ఎకరాలకు పెరిగింది. మండలంలో గల అన్ని గ్రామాల్లోను జీడి తోటలు సాగవుతున్నాయి. ఈ తోటలకు ప్రతీ ఏడాది ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లోనే చెట్ల చుట్టూ పారలతో గొప్పులు తవ్వి యూరియా, పొటాష్, డిఏపి తగు పాళల్లో మిశ్రమం చేసి మొక్క చుట్టూ వేస్తారు. అలాగే భూమిలో పెరిగి ఉన్న పిచ్చిఉన్న పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేసుకుంటారు. ప్రస్తుత వర్షాలకు భూమిలో పదును ఉండటం వలన రైతులు గొప్పుల పనులు చేపట్టారు. గొప్పులు తవ్వకం వల్ల ఈ ప్రాంతంలో నీరు చేరి మొక్కకు పూర్తిస్థాయిలో అందిస్తుంది. అలాగే ఎరువుల వినియోగం వల్ల పంట అభివృద్ధి చెందుతుందని రైతులు తెలిపారు. శరభవరం, కుసర్లపూడి, రోలుగుంట, కొమరవోలు, బుచ్చింపేట, తదితర గ్రామాల్లో ఈ పనులు జోరుగా సాగుతున్నాయి.

## కేరళ వరద బాధితులకు సహాయం



అమలాపురం : ఇటీవల కేరళ రాష్ట్రంలో సంభవించిన వరదల్లో నష్టపోయిన బాధితులను ఆదుకొనేందుకు అమలాపురానికి చెందిన శ్రీనిధి మల్టిస్పెషలిటీ హాస్పిటల్స్ మందుకు వచ్చాయి. మమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు ఆధ్వర్యంలో శ్రీనిధి హాస్పటల్స్ యాజమాన్యం కాకినాడలో జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రాను కలిసారు. ఈ సందర్భంగా వారు ఒక లక్ష రూపాయల చెక్కును కేరళ వరద బాధితుల సహాయార్థం కలెక్టర్ మిశ్రాకు హాస్పిటల్స్ యాజ మాన్యం అందజేసారు. అదేవిధంగా జిల్లాలో ఎటువంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా ఉచిత వైద్యసేవలు అందించేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధమేనని, కాకినాడ సన్ రైజ్, అమలాపురం శ్రీనిధి హాస్పిటల్స్ ఎండి భూపతి రాజు సత్యనారాయణరాజు కలెక్టర్ మిశ్రాకు తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాలో ఇటీవల వర్షాలు, వరదలతో పలు ప్రాంతాలు జలమయ మయ్యాయని, వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలకు ఎటువంటి వైద్య సేవలు అవసరమైనా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, తమ సేవలను ఉపయోగించుకోవాలని సత్యనారా యణ రాజు కలెక్టర్ కార్తికేయ మిశ్రాను కోరారు. వీరితోపాటు భూపతిరాజు రవివర్మ, డాక్టర్ జోత్స్న, డాక్టర్ భరత్, ఎండి జె.సుబ్బరాజులు వరద బాధితులకు సహాయం చేసారు. దీనితో పాటు ముమ్మిడివరం బ్రాహ్మణ పురోహిత సంఘం సమకూర్చిన ముప్పై వేల రూపాయలు ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు కలెక్టర్ మిశ్రాకు అందజేశారు.




మొదటి పేజీ తరువాయి

## సుపరిపాలన, పేదల అనుకూల పథకాలపై ముఖ్యమంత్రులతో ప్రధాని భేటీ!

రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు చేపట్టాల్సిన కార్యక్రమాలపై మోదీ, అమిత్‌షా ముఖ్యమంత్రులకు దిశానిర్దేశం చేయనున్నారు. సుపరిపాలన, పేదల అనుకూల పథకాలపై కూడా పార్టీ పాలిత రాష్ట్రాల సీఎంలతో ఇరువురు సమీక్ష జరపనున్నారు. ఆయా రాష్ట్రాల ఉప ముఖ్యమంత్రులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

## డీఎంకే అధ్యక్షుడిగా స్టాలిన్ ఏకగ్రీవం

చేసుకున్న పరిణామాల నేపథ్యంలో స్టాలిన్ వ్యూహాత్మకంగా పావులు కదిపారు. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఉన్న ఆయన కరుణానిధి అనారోగ్యంతో ఇంటికే పరిమితమైనప్పటి నుంచి పూర్తిస్థాయిలో అన్ని పనులు చూసుకుంటూ వచ్చారు. ఈ క్రమంలో పార్టీలో బలమైన నేతగా, తండ్రి రాజకీయ వారసుడిగా శ్రేణులకు గట్టి నమ్మకాన్ని కల్పించారు. పార్టీలోని సీనియర్ నేతల నుంచి కుటుంబంలోని ఎక్కువ మంది సభ్యుల వరకు మద్దతును కూడా ఆయన కూడగట్టారు.

***అన్న హెచ్చరికలను పక్కనబెట్టి..***

అయితే పార్టీ నుంచి బహిష్కరణకు గురైన స్టాలిన్ అన్న అళగిరి మాత్రం కాస్త కలకలం రేపారు. తన తండ్రి మద్దతుదారులు తనవైపే ఉన్నారని, అవసరమైనప్పుడు సత్తా చాటుతానన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. చెప్పినట్లుగానే వచ్చే నెల 5న చెన్నైలో భారీ ర్యాలీకి సన్నాహాలు చేసుకుంటున్నారు. అవసరమైతే సొంత పార్టీ పెట్టడమా? భాజపా, రజనీకాంత్ పార్టీతో కలిసి నడవడమా? అనేది కూడా ఆయన ర్యాలీ తర్వాత వెల్లడించే అవకాశం ఉంది. అళగిరి ఎంత హెచ్చరికలు చేసినప్పటికీ స్టాలిన్‌లో మాత్రం ఏమాత్రం ఆందోళన కనిపించకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. తన తండ్రి కరుణానిధి మరణంతో పార్టీ బాధ్యత తీసుకున్నానని, ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తానని ప్రకటించారు. అళగిరి చేపట్టనున్న ర్యాలీని తేలిగ్గా తీసుకుని తాను అనుకున్నట్లుగానే పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నామినేషన్ ప్రక్రియలో అధ్యక్ష పదవికి మరెవరూ ముందుకు రాకపోవడంతో ఆయన ఎన్నిక లాంఛనమే అయింది.

***14ఏళ్లకే రాజకీయాల్లోకి..***

కరుణానిధికి స్టాలిన్ మూడో కుమారుడు. 1953 మార్చి 1న మద్రాసులో జన్మించారు. ఈయన పుట్టిన నాలుగు రోజుల తర్వాతే రష్యా అధ్యక్షుడు స్టాలిన్ మరణించారు. వామపక్ష భావాలపై ఉన్న మమకారంతో కరుణానిధి తన తనయుడికి స్టాలిన్ అని పేరు పెట్టారు. స్టాలిన్ చిన్నప్పటి నుంచే రాజకీయాల్లో చురుగ్గా ఉన్నారు. 14ఏళ్లకే రాజకీయాల్లోకి అడుగుపెట్టి 1967 ఎన్నికల్లో తండ్రి తరపున ప్రచారం చేశారు. 1973లో డీఎంకే జనరల్ కమిటీకి స్టాలిన్ ఎన్నికయ్యారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాటం చేసిన జైలుకెళ్లడంతో స్టాలిన్ పేరు వార్తల్లో నిలిచింది. తమిళనాడు అసెంబ్లీని స్టాలిన్ నాలుగుసార్లు శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు.

కరుణానిధి తర్వాత పార్టీ బాధ్యతలు ఎవరు చేపడుతారా అన్న సందిగ్ధత డీఎంకే శ్రేణుల్లో చాలా కాలం పాటు ఉంది. అయితే ఈ సందిగ్ధతను తొలగిస్తూ స్టాలినే తన రాజకీయ వారసుడంటూ 2013 జనవరిలో కరుణానిధి ప్రకటించారు. ఆ తర్వాత 2017లో స్టాలిన్ డీఎంకే వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టారు.

***పార్టీ పగ్గాలు చేపట్టిన మూడో వ్యక్తి..***

అన్నాదురై, కరుణానిధి తర్వాత డీఎంకే పగ్గాలు చేపట్టిన మూడో వ్యక్తిగా స్టాలిన్ నిలిచారు. 1944లో పెరియార్ ఈ. వి రామస్వామి ద్రవిడార్ కజగం పార్టీని స్థాపించారు. ఇదే పార్టీలో సీఎన్ అన్నాదురై కూడా ఉన్నారు. అయితే కొంతకాలం తర్వాత పెరియార్, ఆయన అనుచరులకు మధ్య విభేదాలు ఏర్పడ్డాయి. దీంతో 1949లో అన్నాదురై పార్టీ నుంచి విడిపోయి ద్రవిడ మున్నేట్ర కజగం అనే పేరుతో సొంతంగా పార్టీ ప్రారంభించారు.

1969లో అన్నాదురై మరణించారు. దీంతో మళ్లీ పార్టీ వారసుడిపై విబేధాలు తలెత్తాయి. సీనియర్ నేతలైన కరుణానిధి, వీఆర్ నెదున్‌చెజియాన్ మధ్య పోటీ నెలకొనగా.. కరుణానిధివైపే పార్టీ నేతలు మొగ్గుచూపారు. దీంతో కరుణానిధి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అప్పటి నుంచి ఐదు దశాబ్దాల పాటు సుదీర్ఘంగా కరుణానిధి అధ్యక్ష బాధ్యతలు కొనసాగించారు. తాజాగా కరుణ మరణంతో స్టాలిన్ పార్టీ పగ్గాలు చేపట్టారు.

## ఉపాధ్యాయులకు ఊరట

క్రమంలో వారి డిమాండ్‌పై సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం ఉపాధ్యాయులందరినీ ఒకే సర్వీస్ నిబంధనల కిందకు తెస్తూ.. గత సంవత్సరం జూన్ 23న రాష్ట్రపతి ఉత్తర్వులు తీసుకొచ్చింది. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం హైకోర్టును ఆశ్రయించింది. ఉపాధ్యాయుల నియామకం సమయంలోనే పంచాయతీరాజ్, ప్రభుత్వ ఉపాధ్యాయులకు వేర్వేరు నిబంధనలు ఉంటాయని, లక్షల సంఖ్యలో ఉండే పంచాయతీరాజ్ ఉపాధ్యాయులను తమతో కలపటం ద్వారా తమ ప్రయోజనాలను దెబ్బతింటాయని ప్రభుత్వ ఉపాధ్యాయులు హైకోర్టుకు విన్నవించారు. ఇరు వార్గాల వాదనలను విన్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేత ృత్వంలోని డివిజన్ బెంచ్ మంగళవారం ఏకీక ృత సర్వీస్ నిబంధనలను కొట్టి వేస్తూ తీర్పు ఇచ్చింది. దీంతో ఇకపై ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు పంచాయతీరాజ్, ప్రభుత్వ ఉపాధ్యాయులకు వారి వారి నిబంధనల మేరకే జరగనున్నాయి. కాగా, తీర్పు పట్ల ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం హర్షం వ్యక్తం చసింది.

## క్షేత్రస్థాయిలో కష్టపడే వారిని గుర్తించే ప్రభుత్వం

నాయుడు మానవతా దృక్పథంతో ఆలోచించి సరైన నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ నిర్ణయం వల్ల ఎన్నో పేద కుటుంబాలు ఆర్థికంగా లబ్ధిపొందాయని ఆయన తెలిపారు. గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కష్టపడే వారి కష్టాన్ని గుర్తించి జీతాల పెంచినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయా సంఘాల నాయకులు, ప్రతినిధులు మంత్రి గంటా శ్రీనివాసరావును దుశ్శాలువ, పుష్పగుచ్ఛాలతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు.

డీసీసీ పకీరప్ప, డిఆర్‌డిఎ పిడి సత్యసాయి శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రమేష్, డిఇఓ లింగేశ్వర రెడ్డి తదితరులతో పాటు జిల్లాలోని అంగన్‌వాడీ టీచర్ల, ఆయాలు, ఆశా వర్కర్లు, హెూమ్ కార్డులు, సాధికారిక మిత్రలు, సర్వశిక్షా అభియాన్ డేటా ఎంట్రీ ఆపరేటరులు తదితరులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

***శ్రీ ఆదిభట్ల శ్రీ కళాపీఠం గోడపత్రికను ఆవిష్కరించిన మంత్రి***

శ్రీ ఆదిభట్ల శ్రీ కళాపీఠం సుబాక్షకంగా సమర్పించు ఆదిభట్ల నారాయణ దాస వరేణ్యుల 154న జయంతి సందర్భంగా ఈ నెల 29, 30, 31 తేదీలలో జరగబోవు కరకచెట్టు పోలమాంబ అమ్మవారి గుడి సన్నిధానం పెదవాల్తేరు, విశాఖపట్నంలో జరగబోవు హరికథా, త్రిరాత్ర మహెూత్సవములు గోడపత్రికను మానవ వనరుల అభివృద్ధి శాఖా మాత్యులు స్థానిక ఉడా చిల్డ్రన్ థియేటర్‌లో ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో శ్రీ ఆదిభట్ల శ్రీ కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షురాలు నంది అవార్డు గ్రహీత, టి.వి. అండ్ మూవీ ఆర్టిస్టు పడాల కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం, వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిన డెంగ్యూ, మలేరియా దోమల పెరుగుదలకు అవకాశం ఉండే పాత్రలు మరియు వస్తువులను పరిశీలించిన రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రులు గంటా శ్రీనివాసరావు వారానికి ఒకసారి నీటి నిల్వ పాత్రలను ఖాళీ చేసి డ్రై డే పాటిద్దాం.. డెంగ్యూను అరికడదాం'' అని మంత్రి తెలిపారు. డెంగ్యూ వ్యాధిని కలుగజేసే వైరస్ ఎడిఎస్, ఈజిప్ట్ అనే దోమకాటు ద్వారా వ్యాప్తి చెందుతుందని తెలిపారు. డెంగ్యూ జ్వరం వ్యాప్తి చేసే దోమలు పెరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అనేకరకమైన శాంపిల్స్‌ను ఉడా చిల్డ్రన్ థియేటర్‌లో ఏర్పాటు చేసి మంత్రికి జిల్లా వైద్య శాఖాధికారి రమేష్ మంత్రికి వివరించారు.

## ఎన్ఏఓబి నిర్వాసిత కుటుంబాలకు ఉద్యోగాలు

జరుగుతున్న నిర్వాసితుల ఆందోళన నేపథ్యంలో ఆయన యలమంచిలి శాసనసభ్యులు పంచకర్ల రమేష్‌బాబుతో కలిసి నేవల్ అధికారులు, నిర్మాణ సంస్థలు, ఉద్యమకారులు, స్థానిక ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాధిత కుటుంబాల వారికి ప్రతీ కుటుంబానికి ఒక ఉద్యోగం కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. నేవీ, సంబంధిత కంపెనీలలో గల ఉద్యోగాలను అర్హత కలిగిన నిర్వాసితులకు కల్పించిన తరువాతనే బయటి వారికి ఇచ్చేలా చూస్తామన్నారు. సంబంధిత ఉద్యోగాల జాబితాలను ఆయా కంపెనీలు తయారు చేసి వాటి విషయాలను తెలపాలన్నారు.

దీనిపై అధికారులు, ఉద్యోగులతో ఒక కమిటీను ఏర్పాటు చేస్తామన్నారు. వారం రోజుల్లో ఈ విధానాన్ని అమలు చేస్తానన్నారు. ఏ కంపెనీ అయినా స్థానికులకు ఉద్యోగాలు ఇచ్చిన తరువాతనే ఇతరులకు ఉద్యోగాలు కల్పించాలని అన్నారు. స్థానికుల సహకారం ఉంటేనే సమస్యలు పరిష్కరించుకోగలమన్నారు.

యలమంచిలి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ నిర్వాసితులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే కాకుండా వారి జీవనోపాధికి సహకరించడం, ఉపాధిని కల్పించడం ప్రభుత్వ యంత్రాంగాల ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. ప్రభుత్వాలు, స్థానిక సంస్థల సహకారంతోనే స్థానిక సమస్యలు పరిష్కరించుకోవడం సాధ్యమౌతుందన్నారు.

సిపిఐ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి నరసింగరావు మాట్లాడుతూ నిబంధనల ప్రకారం సకాలంలో పునరావాస పనులు జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రాహుల్ దేవ్ శర్మ, జాయింట్ కలెక్టర్ డా. జి. సృజన, ఎస్‌డిసి భాస్కర్ రెడ్డి, నేవీ అధికారులు ఎల్ అండ్ టి, నవయుగ, కెకెఆర్, ఎస్‌ఎస్‌సి కంపెనీల ప్రతినిధులు, నిర్వాసిత గ్రామాలైన కొత్తపట్నం, వాడనర్సాపురం, కెవిపాలెం, బంగారుపాలెం, చిన కలవలపల్లి, కొత్తపేట, వాడపాలెం, గోవిందపాలెం గ్రామాల ప్రజలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇల్లు లేని పేదలకు వెంటనే ఇల్లు మంజూరు చేయాలి

## సిపిఐ (ఎం) డిమాండ్



విశాఖపట్నం: విశాఖ నగరంలో ఇల్లు లేని పేదలు సుమారు 2 లక్షల మంది ఉన్నారని, వీరంతా అనేక సార్లు ఇల్లు కోసం ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న వారందరికి ఇల్లు ఇస్తామని పదే పదే ప్రభుత్వం ప్రకటనలు చేస్తున్నా ఏ ఒక్కరికి ఇల్లు ఇవ్వలేదని సిపిఐ (ఎం) పార్టీ సెక్రటరీ గంగారావు విమర్శించారు. హుదూద్‌లో సర్వం కోల్పోయిన వారికి ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పి 4 ఏళ్ళు అయినా పేదలకు, ఇల్లు మంజూరు కాలేదు, మొదటి దశలో నిర్మించిన కొద్దిపాటి ఇల్లు కూడా నిజమైన పేదలకు దక్కలేదని పేర్కొన్నారు. నగరంలో నిర్మించిన పేదల ఇళ్లు పెద్దలకు భోజ్యంగా మారాయి.

అవి కేవలం ఎంఎల్‌ఏలకు కేటాయించినట్లు తెలుస్తున్నది. అధికార పార్టీకి చెందిన జన్మ భూమి కమిటీలు ఇతర నాయకులు అనర్హుల నుండి డబ్బులు తీసుకొని ఇల్లు కేటాయిస్తున్నట్లు తెలుస్తున్నది. వాస్తవంగా నగరంలో ఇల్లు లేని పేదలు 2 లక్షలమంది ఉంటే దీనికి అనుగుణంగా ప్రభుత్వం ఇల్లు నిర్మించటం లేదు.

వాంబే, ఇందిరమ్మ, జెఎన్ఎన్‌యుఆర్‌ఎం, ఆర్.జికె ఇళ్ళ పథకాల్లో నిర్మించిన బహుళ అంతస్తుల ఇల్లు నేడు అనేక చోట్ల శిధిలావస్థలో ఉన్నాయి. మౌలిక సదుపాయాలు కూడా సక్రమంగా లేవు. తక్షణం పాడైపోయిన స్కీము ఇల్లు మరమ్మతులు చేపట్టాలని కోరారు.

డిమాండ్స్:

నిరుపేదలందరికీ లాటరీ ప్రకారంగా గాక బహిరంగంగా ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఇళ్ళకోసం ధరఖాస్తు చేసుకున్న వారందరికి గుర్తింపు కార్డులు ఇవ్వాలి. జన్మభూమి కమిటీలు తెలుగుదేశం నాయకుల జోక్యంపై చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్ హరిహర నారాయణ్‌కు ఒక విజ్ఞాపన పత్రంలో కోరారు.

# 248వరోజు ప్రజా సంకల్పయాత్ర







విశాఖపట్నం : వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్.జగన్ మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర 248వ రోజు మంగళవారం విశాఖ జిల్లా యలమంచిలి నియోజకవర్గం, అచ్యుతాపురం మండలంలోని కొండకర్ల శివారు నుంచి ప్రారంభమై కొండకర్ల జంక్షన్, హరిపాలెం, పెదపాడు క్రాస్, తిమ్మరాజుపేట మీదుగా మునగపాక శివారు వరకు కొనసాగింది. రోజంతా అచ్యుతాపురం మండలంలోనే పర్యటించిన జననేత అన్ని చోట్లా ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకున్నారు. సోమవారం సాయంత్రానికి 2826.4 కి.మీ నడిచిన వైయస్.జగన్ మంగవారం మరో 5.1 కి.మీ నడిచి ఇప్పటివరకు మొత్తం 2831.5 కి.మీ పాదయాత్ర పూర్తి చేశారు. మంగళవారం కొండకర్ల శిబిరం వద్ద ప్రారంభమైన యాత్రకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన అభిమానులు, పార్టీ కార్యకర్తలు సంఘీభావం ప్రకటించారు. మంగళవారం కూడా పార్టీలో చేరికలు కొనసాగాయి. పాదయాత్ర ప్రారంభానికి ముందు శిబిరంలో వైయస్.జగన్‌ను కలిసిన అరకు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు బి.రవిప్రసాద్, కె.కృష్ణారావు వైయస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. మరోవైపు విశాఖకు చెందిన యువత కూడా పాదయాత్రలో జననేతను కలిసి ఆయనకు సంఘీభావం ప్రకటించారు.



ఇక పాదయాత్రలో అడుగడుగునా స్థానికులు ఘన స్వాగతం పలికారు. మరోవైపు పెద్దసంఖ్యలో హాజరైన మహిళలు, రైతులు ఆయనకు నీరాజనం పలికారు. పాదయాత్రలో వైయస్.జగన్‌ను కలిసిన వివిధ వర్గాల వారు తమ సమస్యలు మొరపెట్టుకున్నారు. ఇంకా పలుచోట్ల రైతులు, దివ్యాంగులు తమ బాధలు చెప్పుకోగా, జననేత వారందరితో ఎంతో ఆప్యాయంగా మాట్లాడారు. అనంతరం...

పెదపాడు క్రాస్, తిమ్మరాజుపేట మీదుగా మునగపాడు శివారు చేరిన వైయస్.జగనం, అక్కడ శిబిరం వద్ద మంగళవారం నాటి పాదయాత్ర ముగించారు.

# అర్హులైన పేదలకు ప్రభుత్వ గృహాలు దశల వారీగా మంజూరు చేస్తాం

## ఇళ్ల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి

## దక్షిణ టీడీపీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్



విశాఖపట్నం: అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ గృహాలు తప్పక అందజేయడం జరుగుతుందని దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ప్రకటించారు. ఇళ్ళ నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే పేద లందరికీ వాటిని అందజేయడం జరుగుతుందని ప్రకటించారు. మంగళవారం విశాఖ దక్షిణ నియోజకవర్గం, 15వ వార్డు పరదేశమ్మ గుడి సమీపంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నడిగి సమస్యలు తెలుసుకున్నారు. అధిక శాతం మంది పేదలు తమకు ప్రభుత్వ గృహాలు ఇప్పించాలని కోరారు. దీనిపై స్పందిస్తూ ఆయన పేదలకు గృహాలు ఇచ్చేందుకు ప్రభుత్వం భారీ ప్రణాళిక వేసిందన్నారు.

అంతేగాక వాటికి భారీగా నిధులు కూడా కేటాయించిందన్నారు. అర్హులైన ప్రతీ బీద కుటుంబాన్ని గుర్తించి వారికి తప్పక ఇళ్ల కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో అల్లూరి సత్యనారాయణ రెడ్డి, లక్ష్మీ శివప్రసాద్, నున్న నాగేంద్ర, రమేష్, గంట్యాడ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ పరిజ్ఞానం అవశ్యం

## వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు

విశాఖపట్నం : ఆధునిక సమాజంలో కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండటం అవశ్యమని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం ఏయూ మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నిర్వహిస్తున్న ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నేడు సైబర్ నేరాలు పెరిగి పోతున్నాయని, వీటిని ఎదుర్కొనే విధంగా అవసరమైన నైపుణ్యాలను అంది పుచ్చుకోవడం ఎంతో అవసరమన్నారు. ప్రభుత్వానికి సైబర్ నేరాలు పెను సవాలుగా మారిపోతోందనానరు. పోలీసు అధికారులకు వీటిపై వర్సిటీ శిక్షణ అందించడం జరుగుతోందన్నారు. సాఫ్ట్‌వేర్ రంగంలో అధిక శాతం భారతీయులు పనిచేస్తున్నారని, సిలికాన్ వ్యాలీలో 30 శాతం మంది భారతీయులు ఉన్నారన్నారు. వర్సిటీలో నూతనంగా ఏర్పాటు చేసిన సీమెన్స్ నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందన్నారు. అధునాతన సాంకేతికను అందుబాటులో ఉంచుతూ దీనిని ఏర్పాటు చేశామన్నారు. శిక్షణకు హాజరైన అధ్యాపకులు ఏయూలో ఉన్న సీమెన్స్ కేంద్రం, సెంటర్ ఫర్ సైబర్ సెక్యూరిటీ-డాటా అనలటిక్స్ కేంద్రాలను సందర్శించాలని సూచించారు.హెచ్‌ఆర్‌డిసి కేంద్రం సంచాలకులు ఆచార్య పి.విశ్వనాథం మాట్లాడుతూ ప్రజల జీవితాలను మలచే దిశగా ఆచార్యులు పనిచేయాలని సూచించారు. నేడు కంప్యూటర్ రంగం ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరిందన్నారు. సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయన్నారు. వీటిని సమర్ధవంతంగా నిర్వహించే వ్యవస్థలను అభివృద్ధి చేయడం అవసరమన్నారు. అధ్యాపకులు నేర్చుకున్న అంశాలను విద్యార్థులకు అందించాలన్నారు. శిక్షణ కార్యక్రమం సమన్వయక్త



శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్న వీసీ నాగేశ్వర రావు

ఆచార్య కె.నాగేశ్వర రావు మాట్లాడుతూ ఆచార్యులకు పరిజ్ఞానాన్ని అందిస్తూ, నేటి వర్తమాన సమాజానికి అవసరమైన సాంకేతికతలపై శిక్షణ అందించడం జరుగుతోందన్నారు.కార్యక్రమంలో డాక్టర్ ఎన్.ఏ.డి పాల్, డాక్టర్ చల్లా రామక్రిష్ణ, వివిధ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

# వెబ్‌సైట్‌లో ఏపిఆర్‌సెట్ ప్రాధమిక కీ

## కన్వీనర్ ఆచార్య కె.శ్రీనివాసరావు

ఆంధ్రాయూనివర్శిటీ : రాష్ట్ర వ్యాప్తంగా విశ్వ విద్యాలయాల్లో పరిశోధనల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఏపి కామన్ రీసెర్చ్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపిఆర్‌సెట్) ప్రవేశ పరీక్షలు ముగిసాయి. పరీక్షల ప్రాధమిక కీని బుధవారం సాయంత్రం 5 గంటల నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతున్నట్లు కన్వీనర్ ఆచార్య కె.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. సమాధానాలపై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 31వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా తగిన ఆధారాలతో తమకు ఇ మెయిల్ పంపాలని సూచించారు. తమ సందేహాలు, అభ్యంతరాలు తెలియపర్చడానికి నిర్దిష్టమైన నమూనా పత్రాన్ని సైతం ఏపిఆర్‌సెట్ వెబ్‌సైట్‌లో పొందుపరచడం జరిగిందన్నారు. అభ్యర్థుల నుంచి వచ్చిన విజ్ఞాపనలను సంబంధిత శాస్త్ర నిపుణులు పరిశీలించడం జరుగుతుందన్నారు. పూర్తి సమాచారం ఏపిఆర్‌సెట్ వెబ్‌సైట్ నుంచి పొందవచ్చును.ఏపిఆర్‌సెట్ 69 సబ్జెక్టుల్లో నిర్వహించిన ప్రవేశ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 24,080 విద్యార్థులు దరఖాస్తు చేసారన్నారు. ఈ నెల 24వ తేదీ నుంచి 28వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్ విధానంలో వ్రాత పరీక్షను నిర్వహించడం జరిగిందన్నారు.

# ఉపాధ్యాయ ఉద్యమనేత గుళ్లపల్లి సింహాద్రప్పడు మృతిపట్ల

## సంతాపం తెలిపిన రాష్ట్ర మంత్రి అయ్యన్న పాత్రుడు


విశాఖపట్నం: ఉపాధ్యాయ ఉద్యమనేత గుళ్లపల్లి సింహాద్రప్పడు మృతి పట్ల రాష్ట్ర రహ దారులు మరియు భవనాల శాఖామాత్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు సంతాపం తెలిపారు. ఆయన ఉపాధ్యాయుల సమస్యల కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# రూ.50 లక్షలతో జిల్లాలో 3 గ్రంథాలయ భవనాల నిర్మాణం

## జాయింట్ కలెక్టర్ డా.జి.సృజన

విశాఖపట్నం : రూ.50 లక్షలతో జిల్లాలో 3 గ్రంథాయ భవనాలు నిర్మిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ డా.జి.సృజన తెలిపారు. మంగళవారం జెసి ఛాంబర్స్‌లో జరిగిన జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ రూ.20లక్షల 35 వేలతో పెదబయలులో, రూ.20లక్షల 20వేలతో కొయ్యూరు గ్రామంలో, రూ.10లక్షలతో మాడుగుల మండలం కెజె.పురం గ్రామంలోను గ్రంథాలయ భవనాలు నిర్మి స్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని గ్రంథా లయాల్లో మరింత మెరుగైన వసతులు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.ఉదయ కుమార్ నివేదిక సమర్పిస్తూ గ్రంథా లయ సంస్థకు జిల్లా వ్యాప్తంగా జిల్లా కేంద్ర గ్రంథాలయం, 5 ప్రథమ శ్రేణి గ్రంథాలయాలు, 7 ద్వితీయ, 8 గ్రామీణ గ్రంథా లయాలు వున్నా యని, వాటికి సంబంధించి స్వీపింగు, క్లీనింగు ఛార్జీలు, తాగునీరు మొదలైన వాటియొక్క ఛార్జీలను పెంచేందుకు ప్రతిపాదనలు సమర్పిం చారు. అదేవిధంగా వివిధ గ్రంథాలయాలలో పాడైపోయి, వాడుటకు వీలుగా లేని ఫర్నీచర్, జీర్ణా వస్థలో వున్న గ్రంథాలు వేలం వేయుటకు ప్రతిపాదనలు సమర్పించారు.







# అప్పుగర్‌లో ఎమ్‌పిఎమ్ ట్రస్టు వైద్య శిబిరం

విశాఖపట్నం : రాష్ట్ర శాసన మండలి సభ్యుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఇటీవల ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి మంగళవారం 7వ వార్డు అప్పుగర్ జాలారపేటలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా డాక్టర్.ఎం.వి.వి.ఎస్.మూర్తి ఉచిత వైద్య శిబిరాల నిర్వహణపై దృష్టి నిలిపిందన్నారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులు ఈ వైద్య సేవలు పొందా లన్నారు. ఈ శిబిరంలో



మూత్రపిండాల సమస్యలు, స్త్రీల సమస్యలు, క్షయ, మోకాళ్ళలో ఆరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు. అప్పుగర్‌లో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిభిరం ద్వారా స్థానికలలో అధికశాతం మంది కంటి సమస్యలు, వినికిడి సమస్యలతో బాధ పడుతున్నాట్లు వైద్యలు గుర్తించారు.గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా మంగళవారం 200 మందికి దంత పరీక్షలు, 250 మందికి కంటి వైద్య పరీక్షలు, 230 మంరికి స్త్రీ సంబంధిత పరీక్షలు, 200 మందికి సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జి.పోలరావు, రాజశేఖర్, మసీనా, శ్రీనివాసు ఆళ్ళ శ్రీనివాసు, పి.వి.రామారెడ్డి, శంకరావు, తదితరులు పాల్గొన్నారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
VIZAG ...ahead
ELECTRICAL - SECTION
'e' Procurement Tender Notice No:08/2018-19/E.E(ELEC), Dt:28-08-2018

| | | |
|---|---|---|
| 01. Number of Works | : | 8 Nos |
| 02 Value of Works (ECV) | : | Rs.67.71 Lakhs |
| 03. Down Loading Start Date | : | 28-08-2018 @ 06.00 PM |
| 04. Down Loading End Date | : | 17-09-2018 @ 01.00 PM |
| 05. Last date &Time for receipt of Bids | : | 17-09-2018 @ 01.30 PM |
| 06 Date of opening Tenders | : | 17-09-2018 @ 02.00 PM |

Note: Further details at http://www.apeprocurement.gov.in
O/o the EE (Electrical) Cell No.9848882588
Executive Engineer(Elec)
స్వచ్ఛ ఆంధ్ర | స్వచ్ఛ విశాఖ | స్వచ్ఛ భారత్
ఇంటింట మరుగుదొడ్డి - బహిరంగ మల విసర్జనకు స్వస్తి

# విజయభాను

## సంపాదకీయం

## వెనెజులా విలవిల

వెనెజులా తీవ్ర ఆర్థిక సంక్షోభంతో విలవిలలాడుతున్నది. చరిత్రలో కనీవినీ ఎరుగని స్థాయి లో వెనెజులా కరెన్సీ బొలీవర్ విలువ పడిపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆర్థిక సంక్షోభం గత కొన్ని నెలలుగా 83 వేల శాతానికి చేరుకున్నది. మరికొన్ని రోజులు ఇదే పరిస్థితి కొనసాగితే ఆర్థిక సంక్షోభం లక్ష స్థాయికి చేరుకొని కరెన్సీ చెత్త కాగితంగా దిగజారిపోయే పరిస్థి ఏర్పడుతుంది. ఈ క్రమంలో వెనెజులియన్లు ఏది కొనాలన్నా బస్తాల్లో నోట్ల కట్టలు తీసుకొనిపోతే బ్రెడ్ పాకెట్ కూడా రాని దుస్థితి దాపురించింది. ఈ ఆర్థిక సంక్షోభం ఏ స్థాయికి చేరిందంటే బ్రిటన్‌లో కోడిగుడ్డు ధర నాలుగున్నర పౌండ్లు ఉంటే, అదే వెనెజులాలో 46 పౌండ్లు చెల్లించాల్సి వస్తున్నది. అంటే ఒక కోడి గుడ్డుకు వెనెజులా బొలీవర్లు లక్షా 46 వేలు అవసరమవుతున్నాయి. అలాగే కిలో బియ్యం ధర రెండు లక్షల 20 వేల బొలీవర్లు. మక్కజొన్న పిండి ప్యాకెట్ ధర 80 వేల బొలీవర్లు, కప్పు కాఫీ ధర 2లక్షల 50 వేల బొలీవర్లకు చేరుకున్నది. కనీస అవసరాల కోసం ప్రజలు అష్టకష్టాలు పడుతున్న తీరు చూస్తే హృదయం ద్రవిస్తున్నది. దేశంలో నిత్యావసరాలై ఆహారపదార్థాలు, అత్యవసరాలైన మం దులు దొరుకడం లేదు. దీంతో లక్షలాది మంది దినదినగండంగా గడుపుతున్నారు. ఓ వెనెజులా మహిళ తన పుట్టబోయే బిడ్డకు వాక్సిన్ వేయించుకోవాలనే ఆశతో కొలంబియా సరిహద్దుల్లో తచ్చాడే పరిస్థితి ఏర్పడిందంటే కనికరం ఉన్నవారెవరైనా కన్నీరు పెట్టుకోవాల్సిందే. అయితే ఈ కన్నీటికి కారణం వారు చేసుకున్న పాపం కాదు. వారి దురదృష్టం, స్వయంకృపరాధం అంతక న్నా కారణం కాదు. అగ్రదేశాల దాష్టీకమే వెనెజులా ప్రజల కష్టాలన్నింటికీ కారణం. విస్తీర్ణంలో చిన్నదేశం అయినా అతి విస్తారంగా చమురు నిల్వలు కలిగి ఉండటమే వెనెజులాకు శాపమైంది. 1999లో అధికా రం చేపట్టిన హ్యూగో చావెజ్ తనదైన సోషలిస్ట్ ఆర్థిక విధానం అవలంబించటం కూడా అమెరికా కన్నెర్రకు కారణమైంది. సామ్యవాద విధానమంటేనే పక్కలో బల్లెంగా భావించే అమెరికా వెనెజులాపై కత్తి గట్టింది. ఈ నేపథ్యంలోంచే ప్రపంచవ్యాప్తంగా దేశదేశాల్లోని చమురు నిల్వలపై కన్నేసిన అమెరికా వెనెజులాపై కూడా కన్నుపడింది. చమురుపై ఆధిపత్యం కోసం అక్కడి ప్రభుత్వాలను లొంగదీసుకోవటానికి ప్రయత్నించింది. కానీ హ్యూగో చావెజ్ అధికా రం చేపట్టిన నాటినుంచి రెండు దశాబ్దాలుగా అమెరికా ఆటలు వెనెజులాలో సాగలేదు. దీం తో ఆగ్రహించిన అమెరికా పలు విధాలుగా ఆం క్షలు విధించి లొంగదీసుకోవటానికి చేయని ప్రయత్నం లేదు. ఆహారపదార్థాలను, నిత్యవసర వస్తువులు, మందులు కూడా అందకుం డా, మరే ఇతర దేశాలు సహాయపడకుండా తనదైన ఆర్థిక, సైనికశక్తితో చేసింది, ఇప్పటికీ చేస్తున్నది. చావెజ్ పోయి ఆయన స్థానంలో నికోలస్ మదురో అధికారం చేపట్టిన నాటినుంచి మరింత తీవ్రస్థాయిలో చుట్టుముట్టి అణిచివేత పద్ధతిలో అమెరికా అన్నివిధాలుగా దిగ్బంధనం చేసింది. అంతేగాక చమురు ఎగుమతులపైనే ఆధారపడిన వెనెజులాను దెబ్బకొట్టడానికి చము రు బ్యారెల్ ధరలను అంతర్జాతీయ మార్కెట్‌లో సగానికి సగం తగ్గేలా చేసింది. దీంతో 96 శాతం ఆర్థిక వ్యవస్థ మొత్తం చమురు ఎగుమతులపైనే ఆధారపడ్డ వెనెజులా ఆర్థిక స్థితి కుప్పకూలిపోయింది. కనీస అవసరాలు తీర్చుకోవటానికి విదేశాల వద్ద అప్పు తీసుకుందామన్నా అమెరికా అడ్డుకొని నోటికాడి బుక్కను కూడా లాగివేస్తున్నది. అమెరికా ఆగడాలకు వెనెజులా ప్రజానీకం పడుతున్న అగచాట్లు అంతా ఇంతా కాదు. నాగరిక ప్రపంచంలో ఒక దేశం ఇలా ఒంటరై అనాథగా ప్రపంచం ముందు ఆర్తనాథం చేస్తున్నా యూఎన్ఓ లాంటి అంతర్జాతీయ సంస్థలు కూడా పట్టించుకోకపోవటమే నేటి విషాదం. వెనెజులాలో ఒక సాధారణ కార్మికుని నెల జీతం ఒక అమెరికా డాలర్‌కు దిగజారిందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉన్నదో ఊహించుకోవాల్సిందే. ప్రస్తుత ఆర్థిక సంక్షోభం కారణంగా ఆ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు అన్నీఇన్నీ కావు. దీంతో సమాజంలో విపరీతమైన హింస పెరిగిపోయింది. గతేడాది కాలంలో 27 వేల మంది మృత్యువాతపడ్డారు. ప్రపంచంలో నే హత్యాకాండలో ఎల్‌సాల్వడార్ తర్వాత వెనెజులా ద్వితీయ స్థానంలో నిలిచింది. రోడ్డుపై నడువాలంటే ఎటునుంచి ఎవరు వచ్చి దాడిచేసి దోపిడీ చేస్తారో తెలియని దుస్థితి. ఎక్కడ చూసినా చిన్న అవసరాలకోసం దోపిడీ దొంగతనాలు సర్వసాధారణం అయ్యాయి. దీంతో లక్షలాది మం ది బతుకుజీవుడా అంటూ వలసపోతున్నారు. పొరుగుదేశాలు ఈక్వెడార్, పెరూ, కొలంబియా దేశాలకు సరిహద్దులు దాటిపోతున్న వారితో ఆ దేశాలన్నీ కలవరపడుతున్నాయి. ఈక్వెడార్‌లో ఐదు లక్షల మంది, కొలంబియాలో 8 లక్షల 70 వేల మంది ఇప్పటికే ఆశ్రయం పొందారు.

## గాజువాకలో ప్రజాసంకల్పయాత్రను కొనసాగించాలి

-వైకాపా రాష్ట్ర ఎస్సీ సెల్ జెనరల్ కార్యదర్శి మార్డపూడి



గాజువాక: ప్రస్తుతం విశాఖ జిల్లా అనకాపల్లిలో కొనసాగుతున్న వైకాపా జాతీయ అధ్యక్షులు, ప్రతిపక్షనేత వైయస్ జగన్ ప్రజాసంకల్పయాత్రను గాజువాకలో కూడా నిర్వహించాలని వైకాపా రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ కార్యదర్శి మార్డపూడ పరదేశి కోరారు. మంగళవారం గాజువాక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గాజువాకలో అనేక సమస్యలు న్నాయని, పారిశ్రామిక ప్రాంతం కావడం, ఉక్కు నిర్వా సితుల సమస్య, అలాగే గాజువాక హౌస్ కమిటీ సమస్యల తదితర సమస్యలు పరిష్కరించవలసి వుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రజాసంకల్ప యాత్రను నిర్వహించ వలసిన అవసరమెంతైన ఉందని అన్నారు. గంగవరం కాలుష్యంపైన, షిప్‌యార్డు, స్టీల్‌ప్లాంట్‌లలో అనేక సమ స్యలు ఉన్నాయని, ఈసమస్యలు పరిష్కరిం చాలని కోరుతున్నామని, అలాగే గాజువాక ప్రజలు కూడా వైయస్ జగన్ ప్రజాసంకల్పయాత్రకోసం ఎదురు చూస్తూ న్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పార్టీ హైకమాండ్ జగన్ ప్రజాసంకల్పయాత్రను నిర్వహిం చేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయ కులు, వార్డు సభ్యులు బాపునాయుడు, సతీష్, యన్. రామచంద్రరావు, వై.రాజు, సోను, వై.మస్తా నప్ప, వి.చిన్నా రావు, బొడ్డుగోవింద్, సి.హెచ్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గుల్లిపల్లి సింహాద్రప్పడు మృతి తీరనిలోటు



మాధవధార : ఎపిటిఎఫ్ విశాఖ జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత గుల్లిపల్లి సింహాద్రప్పడు మృతి తీరనిలోటు అని ప్రముఖులు, రాజకీయ నాయకులు, ఉపా ధ్యాయ సంఘాలు మురళీ నగర్‌లో గల ఆయన గృహంలో ఆయన పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. అనంతరం మాధవధారలో గల స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.

ఆయనకు ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ మినిస్టర్ కెఎస్.జహ్వార్, వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర కార్యదర్శి సనపల చంద్రమౌళి, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఉత్తర నియోజకవర్గం నాయకులు చొక్కా కుల వెంకటరావు, ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, జిల్లా పరిషత్ ఛైర్మన్ లాలం భవానీ, మాధవధార పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు సనపల బంగారురాజు, మాజీ మేయర్ సబ్బం హరి తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు.

## కిడ్నీ మార్పిడికి 4 లక్షలు, కాలు శస్త్రచికిత్స కొరకు 1.25 లక్షలు

## శాంక్షన్ చేయించిన మంత్రి గంటా



సింహాచలం : 72 వ వార్డు పరిది సింహాచలం పోస్ట్ ఆఫీస్ ప్రాంతానికి చెందిన తోమురోతు నరసింగ రావు కుమారుడు తోమురోతు మణికంఠ గత కొంతకాలం గా కిడ్నీ వ్యాధితో బాధపడుతుండగా కిడ్నీ మార్పిడి చేయవలిసి రాగా బాధితులు టిడిపి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు పాశర్ల ప్రసాద్ ఆధ్వర్యంలో మంత్రి శ్రీ గంటా శ్రీనివసరావు గారిని కలువుగా ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి 4 లక్షల రూపాయలు కిడ్నీ మార్పిడి కొరకు శాంక్షన్ చేయించరు అదే ప్రాంతానికి చెందిన అంకం అశోక్ కుమార్ అనే బాధితునికి కాలు ఆపరేషన్ కొరకు 1:25 లక్షల రూపాయలను బాధితులు ఇద్దరికీ అందజేశారు.

బాధిత కుటింబీకులు మంత్రి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా అర్బన్ ఉపాధ్యక్షులు శ్రీ పాశర్ల ప్రసాద్ గారు 72 వార్డు టిడిపి అధ్యక్షులు శ్రీ పిసిని వరహానరసింహం టిడిపి నాయకులు లండ శ్రీను ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్‌పై ఆన్‌లైన్ సర్వే

యలమంచిలి రూరల్ : మండలంలో స్వచ్ఛభారత్ ఎంత వరకు అమలు జరిగిందో సర్వే చేపట్టాలని ఎంపి డిఒ, ఎంఇఒ ఆదేశ్యాల మేరకు తన వంతు కృషి చేస్తు న్నట్లు మర్రిబంద ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయుడు కూరపాటి వినోద్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ అనే పేరతో యాప్ ప్రవేశపెట్టి ఆ యాప్ ద్వారా వివరాలను సేకరిస్తున్నట్లు చెప్పారు. ప్రతీ ఒక్కరూ ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని వివరాలు ఇవ్వాలని కోరారు.

## కవి సమయం

### శ్రీకృష్ణ దేవుడు

అదిగదిగో దేవుడు
శ్రీ కృష్ణ దేవుడు
సర్వ మంతా వున్నాడు.
పరమాత్ముని తలచుటయే పుణ్యమైన దినమని
ప్రతి దినము పరమావది మీరని
గోవర్ధన గిరినెత్తి-భయమన్నది పోగొట్టి
వెతలు మోత మోసిరి- ప్రజలు చెంత నిలిచిరి
క్షణమంత పిలుపుతో - సాయమెంతో వుందని
శ్రమజీవన సాధనలో - సర్వజీవ రాసివి;
కొరత లేని జీవనం - ప్రతి ప్రాణికి ప్రాప్తివి.
పాడగా పాటయందు
ఆడగా ఆటయందు
పనిపాటులు యందును
చిత్తం, శరణం అనుకొని
లేనిదంటు తీరెను
ఉన్నదెంతో యిచ్చెను
విశ్వమంత దివ్యము - దివ్యమైన తేజము.

కవిత రచన :
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం: 9290839512


## పంచాంగం


మాసం : శ్రావణ ; తిథి :తదియ రా.7.32;
ఉత్తరాభాద్ర రా.6.03; వర్జ్యం లేదు

a **మేషం** : ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం. b **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు.ఉద్యోగస్తులు సమర్థంగా పనిచేసి పై అధికారులను మెప్పిస్తారు. ఒక కార్యం నిమిత్తం ఆకస్మికంగా ప్రయాణం చేస్తారు. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. c **మిథునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. d **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదాపడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘ కాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కాం´మవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. e **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపా రాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కాన వస్తుంది. f **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవ దర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజ యాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బం దులు తలెత్తుతాయి. g **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాథి పథకాల్లో నిల దొక్కు కుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. h **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారి తీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం ఆర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. i**ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యో గస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. j**మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయా ణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్యలెదురవుతాయి. దంప తుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. k **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. L **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అను కూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. అయినవారితో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆలయాలను సందర్శిస్తారు.

## పరమ పవిత్రం... కేదారం

### సంకీర్తన





పరమేశ్వరుని సన్నిధానాల్లో పరమ పవిత్రమైనది కేదార్‌నాథ్ మహాక్షేత్రం. హిమగిరుల్లో నెలకొన్న ఈ క్షేత్రం ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటిగా యుగయుగాలుగా వేలాదిమంది భక్తుల పూజలు అందుకుంటోంది. రుద్రహిమాలయ పర్వత ప్రాంతాల్లోని ఈ క్షేత్రాన్ని దర్శించాలంటే భక్తులు చాలా శ్రమించాల్సి వుంటుంది. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని రుద్రప్రయాగ్ జిల్లాలోని పర్వతాల్లో పరమశివుడు కేదారేశ్వరుడిగా భక్తులకు దర్శన మిస్తారు. శీతాకాలంలో ఆలయాన్ని పూర్తిగా మూసివేస్తారు. వేసవి కాలం ప్రారంభంలోనే ఆలయాన్ని తెరవడం సంప్రదాయంగా వస్తోంది. మందాకిని నది జన్మస్థానం కూడా కేదార్‌నాథ్ సమీప పర్వతాల్లోనే వుంది.

**స్వయంభువుగా శివుడు..**

పరమశివుడు ఇక్కడ స్వయంభువుగా భక్తులకు అనుగ్రహాన్ని ప్రసాదిస్తుంటాడు. ద్వాపరయుగంలో కురుక్షేత్ర యుద్ధం అనంతరం పాండవులు విజేతలుగా నిలుస్తారు. అయితే యుద్ధంలో తమ సొంత దాయాదులను చంప వలసివచ్చినందుకు ఎంతగానో వేదనకు గురవుతారు. తమ పాపాల నుంచి విముక్తి పొందేందుకు మహేశ్వరుని దర్శనం కోసం హిమాలయాలకు చేరుకుంటారు. ఈశ్వరుడు వృషభరూపంలో కేదారం వద్ద వుండటాన్ని పాండవులు గమనిస్తారు. వారు వచ్చేలోగా శివుడు భూమిలోకి వెళ్లిపోతాడు. పాండవులకు మోపురం మాత్రమే దర్శనమిస్తుంది. ఆ దర్శనంతో పాండవులకు పాప విముక్తి కలుగుతుంది. భూమిలోకి వెళ్లిన పరమేశ్వరుని ముఖ భాగం నేపాల్‌లోని పశుపతినాథ ఆలయంలో వున్నట్టు పురాణాలు పేర్కొంటున్నాయి. మధ్యమహేశ్వర్, తుంగ్‌నాథ్, రుద్రనాథ్, కల్పేశ్వర్, కేదార్‌నాథ్... ఈ ఐదింటిని పంచ కేదార్‌నాథ్ క్షేత్రాలుగా పేర్కొంటారు.

ఆధ్యాత్మికశిఖరం

మంచుకొండల్లోని కేదార్‌నాథ్ క్షేత్రానికి చేరుకోవడం అత్యంత శ్రమతో కూడుకున్న పని. కానీ శివానుగ్రహం భక్తుల్ని ఆ ఇబ్బందులనుంచి దూరం చేస్తుంది. ఇక్కడ ఆలయాన్ని పాండవులు నిర్మించారని తెలుస్తోంది. అనంతరం ఆదిశంకరాచార్యులు ప్రాచీన ఆలయానికి సమీపంలోనే ప్రస్తుతం మనం చూసే ఆలయాన్ని నిర్మించారు. ఎన్నో వందల సంవత్సరాలు మంచుతో కప్పబడిన మహాపుణ్యక్షేత్రం అనంతరం దర్శనమివ్వడం భగవద్ అనుగ్రహమే. ఆదిశంకరులు ఇక్కడి నుంచే కైలాసానికి చేరుకున్నట్టు ప్రాచీన గ్రంథాలు పేర్కొంటున్నాయి. ఆదిశంకరుల సమాధిని కూడా ఆలయ సమీపంలో దర్శించవచ్చు. మంచు కొండల నడుమ పెద్ద పెద్ద రాళ్లతో ఆలయాన్ని నిర్మించడం దైవానుగ్రహమని పెద్దలు చెబుతారు. ఆలయం ముందు భాగంలో కుంతీదేవి, పాండవులు, శ్రీకృష్ణ విగ్రహాలు వుంటాయి. ఆలయం ముందు నంది విగ్రహం వుంటుంది. ఆలయంలో పరమశివుడు సదాశివమూర్తిగా దర్శన మిస్తారు.

కొండలనెక్కి... శ్రమను అధిగమించి..

ఉత్తరాఖండ్‌లోని పవిత్రపుణ్యక్షేత్రాలైన కేదార్‌నాథ్, బద్రీనాథ్, యమునోత్రి, గంగోత్రిలను దర్శించుకోవడాన్ని మినీ చార్‌ధామ్ యాత్రగా పేర్కొంటారు. కేదార్‌నాథ్ ప్రయాణం క్లిష్టంగా వుంటుంది. రిషికేశ్ నుంచి గౌరీకుండ్ వరకు సులభంగా చేరుకోవచ్చు. గౌరీకుండ్ నుంచి గుర్రాలు, డోలీలు లేదా కాలినడక ద్వారా ప్రయాణించాల్సి వుంటుంది. హిమపాతంతో కూడిన ప్రతికూల వాతావరణంలో భక్తులు ప్రయాణించాలి. హెలికాప్టర్ల సర్వీసులను ఉత్తరాఖండ్ ప్రభుత్వం కల్పించింది. కానీ ఈ ప్రయాణానికి ఛార్జీలు ఎక్కువగా ఉన్నాయి. సముద్రమట్టానికి దాదాపు 3500 మీటర్ల ఎత్తులో వుండే కేదార్‌నాథ్‌ను చేరుకోవడంతో బడలిక మొత్తం ఎగిరిపోతుంది. ఆ నీలకంఠుని దర్శనంతో ఆధ్యాత్మిక అనుభూతి కలుగుతుంది.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

## 49వవార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



గాజువాక: పారిశ్రామికప్రాంతం జీవీయంసీ 49వ వార్డులో అభివృద్ధి పనులకు వార్డు తెదేపా అధ్యక్షులు మజ్జి సోమేశ్ శంకుస్థాపన చేసారు. మంగళవారం దుర్గానగర్, గుడివాడ అప్పన్న కాలనీలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెదేపా హాయాంలో వార్డు అభివృద్దిపదంలో దూసుకుపోతుందని అన్నారు. నియోజకవర్గ తెదేపా ఎమ్మెల్యే పి.గణబాబు చొరవతో అనేక అభివృద్ధికార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. సుమారు రూ. 48లక్షలతో సిసి రోడ్లు నిర్మాణం పనులకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. త్వరిత గతిన పనులు నిర్వహించి స్థానికులకు అందుబాటులోనికి తీసుకు రావాలని అధికారులకు ఎమ్మెల్యే గణబాబు ఆదేశించినట్లు తెలిపారు.

## 37 వవార్డులో నగర దర్శిని



విశాఖపట్నం : 37 వార్డ్ పరిధి లో గల అంబేద్కర్ ఎస్టేట్ గ్రామంలో మంగళ వారం బూత్ నెంబర్ 211 లో 37 వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు అద్వర్యంలో నగర దర్శిని( నగర వికాసం) కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముందుగా స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు .అనంతరం అయన మాట్లాడుతూ ఆ శాస్త్రీయం గా, హేతుబద్ధతలేకుండా జరిగిన రాష్ట్ర విభజనతో రూ 16 వేల కోట్ల లోటు తో , 22 మిలియన్ యూనిట్ల కరెంటు కొరతతో ,నెత్తిన అప్పు పెట్టి, కాంగ్రెస్ బీజేపీ రాష్ట్ర విభజన చేశారు. అటువంటి పరిస్థితులలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టిన డైనమిక్ లీడర్ నారాచంద్రబాబు నాయుడు జననము నుండి మరణం వరకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేసపెట్టిన నాయకుడు నిరంతరం ప్రజలతో ,ప్రజలకొరకు పనిచేస్తున్న నాయకుడు ఆయన.ఆయనే కాకుండా ఆయన కుమారుడు కూడా ఆయన తో కలసి దేశ విదేశాలు తిరిగి అనేక పెట్టుబడుసంస్థలను మనరాష్ట్రానికి తీసుకువచ్చి నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తున్న ఘనత వారికే దక్కుతుందని అన్నారు. అలాగే రాష్ట్ర న్నీ దోచుకున్న కాంగ్రెస్ పార్టీ నుండి పుట్టుకు వచ్చిన పిల్ల కాంగ్రెస్ పార్టీ లు మరియు రాజకీయ అనుభవమ్ లేనటువంటి కొత్తపార్టీలు చెబుతున్న మోసపూరిత మాటలను నమ్మవద్దని ప్రజలకు తెలియజేసారు .2019 లో జరగబోవు ఎన్నికలలో తిరిగి భారీ మెజారిటీ తో గెలిచే విధం గా ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించాలని రాష్ట్ర సంక్షేమ కార్యక్రమాలను తెలియ జేస్తూ కరపత్రాలను వివరిస్తూ ఇంటింటికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమం లో విశాఖ అర్బన్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఆవల నారాయణస్వామి, బూత్ కన్వీనర్ తామాడ వెంకటేష్, వేగి నాగ అప్పారావు వడిసెల చిన్న ములు, యాగంటి ఆదిలక్ష్మి, గుమ్మడి కుమార స్వామి సుంకాన శకుంతల, పిక్కల కోదండరావు, గురి ఈశ్వరరావు, అధికసంఖ్యలో కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## విజయనగరం అభివృద్ధికి బిజినెస్ యూత్ ఆఫ్ విజయనగరం



విజయనగరంః స్థానికంగా వివిధ రంగాలలో యువ వ్యాపారవేత్తలు సంఘటితంగా ఏర్పడి ఉపాధి ఇచ్చిన విజయ నగరాన్ని అభివృద్ధి చేసుకోవాలనే లక్ష్యంతో ఏర్పడినదే బిజినెస్ యూత్ ఆఫ్ విజయ నగరం అని యువ వ్యాపారవేత్త, ఎస్‌విఎన్ శ్రీనివాస్ గ్రూప్ డైరెక్టర్ గుడిశ ఈశ్వర్ కౌశిక్ అన్నారు. మంగళ వారం పట్టణంలోని బ్లూఎర్త్ హొటల్‌లో విజయ నగరంలోని యువ వ్యాపారవేత్తలు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆర్థికంగా ఎదిగిన యువ వ్యాపార వేత్తలకు ఒక వేదికను ఏర్పాటు చేసి సమాజ సేవే లక్ష్యంగా అసోం ి యేషన్ పని చేస్తుం దన్నారు. విజయనగరాన్ని అభివృద్ధి చేసేందుకు బయటి వ్యక్తుల నుంచి విరాళాలు సేకరించ కుండా కేవలం అసోసి యేషన్‌లో ఉన్న సభ్యుల విరాళాల ద్వారా పట్టణాన్ని అభివృద్ధి చేయడంతో పాటు సమాజ సేవలో అసోసియేషన్ ప్రముఖ పాత్రను పోషిస్తుం దన్నారు. ఔత్సాహిక వ్యాపార వేత్తలకు వ్యాపార పరంగా సవాలు, సూచనలు కూడా అసో సియేషన్ ఇస్తుందన్నారు. త్వరలోనే మెంబర్‌షిప్ డ్రైవ్ కూడా చేపడతా మన్నారు. భవిష్యత్తులో జిల్లా అంతటా అసోసియేషన్‌ను విస్తరించే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో యవ వ్యాపారవేత్త హర్షరాజు, గుడిశ కార్తీక్, ఆనంద్ చౌదరి, ఆడిటర్ అవినాష్ గాంధీ, కేతల రోహిత్, గూడూరు సంతోష్, కుసుమంచి శాంతారామ్, కుమార్ రాజు, రాపాక వెంకటేష్‌లతో పాటు పలువురు యువ వ్యాపార వేత్తలు పాల్గొన్నారు.

## 31న వాహనాలకు వేలం

నాతవరం : వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను ఈ నెల 31వ తేదీన వేలం పాట నిర్వహిస్తున్నామని నాతవరం ఎస్సై వి.సత్యనారాయణ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కోర్టు ఉత్తర్వుల మేరకు ఈ వేలం పాట నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి గల వారు 31న ఉదయం 9 గంటలకు హాజరు కావాలని ఆయన సూచించారు.

## పరవాడలో ఘనంగా పైల జన్మదిన వేడుకులు



పరవాడ: పరవాడ పులిబిడ్డ మాజీఎమ్మెల్యే స్వర్గీయ పైలఅప్పలనాయుడు(నాయుడు బాబు) తనయుడు వైసిపిరాష్ట్ర సిఇసి సభ్యులు, పంచాయితీరాజ్ వింగ్ రాష్ట్రపదాన కార్యదర్శి, పరవాడ ఎంపిటిసి సభ్యులైన పైలశ్రీనివాసరావు జన్మదినవేడుకులు మంగళ వారము స్థానిక వైసిపి కార్య లయంలో అంగరంగ వైభవంగా జరిగాయి. మండ లములో గలవైసిపి నాయకులు, అబిమానులు అదికసంఖ్యలో పొల్గొని పైలశ్రీనువాసురావుకుజన్మదినశు భాకాంక్షలుతెలియపరిచారు. ముందుగా పరవాడ తాజా మాజీసర్పంచ్ చుక్కరామునాయుడు మరియుపరవాడ మండల వైసిపి ప్రెసిడెంట్, ఎంపిటిసిసభ్యులైన సిరపురపుఅప్పల నాయుడు గజమాలతోసత్కరించి శ్రీనువాసు రావుకు జన్మదినశుబాకాంక్షలు తెలియపరిచారు.

అనంతరము అతిథిలుమాట్లడుతూ తండ్రిబాటలో తనయుడు నడుస్తూ,వైయస్ కాంగ్రెస్ పార్టికి, నియోజకవర్గఅబివృద్దికి కృషి చేస్తున్నారనికొనియాడారు. పైలశ్రీనువాసురావు మరిన్నీ జన్మదిన వేడుకులు జరిపికోవాలని, రానున్న రోజుల్లో రాజకుయరంగలో ఉన్నతస్థాయికీ ఎదుగాలని ఈసందర్భంగాఅన్నారు. అనంతరము కార్యకర్తలుమరియు అబిమానులుమద్యకేక్ కట్ చేసి పంచిపెట్టారు.

ఈ కార్యక్రమంలో చల్లా కనకారావు, బండారు రామారావు,పైల అప్పల నాయుడు, పైలహరేష్, వెన్నెల సన్యాశిరావు, చీపురుపలి సన్యాశిరావు, బొద్దపుచిన్నారావు ,పెదిశెట్టిశేఖర్ ,పల్లాఅప్పారావు, పైలనరేష్ ,గెడ్డంఉమ, అదికసంఖ్యలోమహిళలు,బొంకుల దిబ్బయూత్ సభ్యులు మరియు గణేష్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం ప్రభుత్వంతోనే మండలాభివృద్ధి సాధ్యం

### అనంతగిరి మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు గుజ్జెల పైడితల్లి

అనంతగిరి : తెలుగుదేశం ప్రభుత్వం , శాసనసభ్యులు కిడారి సర్వేశ్వరవు రాత్రి పగలు రాత్రులు కష్టించి తనకున్న ఛాయా ణిక్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తి తో మండలం ,గ్రామాభివృద్ధికి అనేక నిధులు తెస్తున్నారని ఇది వరకు ఎన్నడూ జరగని అభివృద్ధిఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరుగుతుందని ఏమండలానికి లేనివిధంగా నిధులు తీసుకొచ్చి అభివృధి పనులు చేపడుతున్నారని ఆమె అన్నారు అలాగే మండలంలో117 గ్రామాలలో24 గ్రామాపంచాయతీ పరిధిలో 8కోట్ల 77లక్షల 50,000/-రూపాయలు మండలంలో గ్రామాలకు ఒక్కొక్క గ్రామానికి 7.5 లక్షలు ఖర్చుపెట్టి సోలార్.మోటారు ద్వారా మంచినీరు సౌకర్యం కల్పిస్తున్నామని టెండర్లు పూర్తి అయ్యి పనులుకుడా ప్రారంభించారని ఎమ్పీపి అన్నారుఇదివరకు ఏశాసనసభ్యులు చేయలేని విధంగా ఇప్పుడు ఎమ్మెల్యే గారు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే ఓర్వలేని ప్రతి పక్షాలు అభివృద్ధిని అడ్డు కొనే విధంగా చౌకబారు ఆరో పణలు, ధర్నాలు, అసత్య ప్రచా రాలు చేయడంసరి కాదని వాటిని మాని ప్రజా లాభివృద్ధికి తోడ్పాటు అందేలా సలహాలు సూచ నలు ఇవ్వాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమములో అనంతగిరి మండల పార్టీ అద్యక్షుడు అంటి పర్తి బుజ్జిబాబు కార్య దర్శి ఆనందరావు శిరగం రాము నాయుడు పాల్గొన్నారు.



## అక్రమ నిర్మాణాలుపై చర్యలు తీసుకోవాలి

### తహశీల్దార్‌కు బొద్దపు చిన్నారావు వినతి

పరవాడ: మండలంలోని ఈ.బోనంగి రెవిన్యూలో పార్మసిటిపునరావసకోలనీలో అక్రమంగానిర్మిస్తున్న నిర్మాణాలుపై చర్యలు తీసుకోవాలనిబొద్దపువానిపాలెంగ్రామానికి చెందిన వైసిపినాయకులుబొద్దపుచిన్నారావు మంగళవారము తహశీల్దార్ కువినతిపత్రము అందజేసారు.

ఈసందర్భంగాస్దానిక విలేఖర్లుతో అయనమాట్లడుతూ ఇ.బోనంగి రెవిన్యూ పరిదిలో పార్మసిటిపునరావసకోలనీలో ఎఫ్ లేఅవుట్ లోరద్దుచేసిన పట్టాలో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలుపై రెవిన్యూ అదికారులు చర్యలు తీసుకోవాలని, ఇక్కడ గతంలో అనాదికరంగా నూటముపైరెండు పట్టాలు ఇచ్చారు. వాటినికలెక్టర్ రద్దుచేసినట్లు ప్రకటించారు.కాని దళారులు మాత్రం రద్దుచేసినపట్టాలును కూడా ఎడు, ఎనిమిది లక్షలువరకుపట్టాలును విక్రయిస్తున్నారనిఅన్నారు.ఇటీవలఅరవై నాల్గోవ ప్లాట్ నెంబర్ గలస్థలంలో రాత్రికిరాత్రే రేకులుషెడ్ నిర్మించారు.సదురు విలువైనపట్టాలు, స్దలాలు అన్యాక్రాంతము అవుతున్నాయి.

ఇప్పటికైనాఅదికారులు స్పందించికోట్లువిలువచేసే ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతము కాకుండాపరిరక్షించాలని, రద్దుచేసిన పట్టాలను కాపాడిఆర్ అండ్ ఆర్ డిప్యూటికలెక్టర్ పట్టించుకోని చర్యలు తీసుకోవాలని కోరారు.

## గిరిజనుల అభివృద్ధే పోలీసుశాఖ ధ్యేయం

### కొయ్యూరు ఎస్సై రుక్మంగధరావు



కొయ్యూరు : గిరిజనులను అన్ని విధాలా అభివృద్ధి చేయడమే పోలీసుశాఖ ధ్వేయమని కొయ్యూరు ఎస్సై రుక్మంగధరావు స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గిరిజనులను అభివృద్ధి చేసేందుకే అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తప్పా గిరిజనులతో బొక్సైట్ తవ్వించేందుకు కాదన్నారు. మారుమూల గ్రామాల్లో ఉంటున్న గిరిజనులకు మేలు చేసేందుకు వీలుగా అనేక కార్యక్రమాలను పోలీసుశాఖ చేపట్టిం దన్నారు. బొక్సైట్ కోసం పోలీసులు ఇదంతా చేస్తున్నారని, తప్పుడు ప్రచారం చేయడం తగదన్నారు. ఎందరో గిరిజనుల అనారోగ్యంతో మరణిస్తున్నారని, మారుమూల గ్రామాల్లో ఉచితంగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి శస్త్ర చికిత్సలు కూడా ఉచితంగా చేయిస్తున్నామన్నారు. గిరిజన యువతకు ఉపాధి కల్పించాలని స్వయం ఉపాధి కోర్సులకు శిక్షణ ఇప్పించామన్నారు. విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ, ద్విచక్ర వాహనాలతో పాటు ఇతర వాహనాలను మరమ్మత్తులు చేసేందుకు వీలుగా మెకానిక్ శిక్షణ కూడా ఇప్పించామన్నారు. అదే విధంగా రూ.15వేల విలువ చేసే కిట్లను కూడా పంపిణీ చేశామన్నారు. సంతల్లో జరిగే తూకాల్లో మోసాలు లేకుండా ఉండేందుకు తూనిక యంత్రా లను ఇచ్చా మన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ లేదా జనమైత్రిలు ఏర్పాటు చేస్తూ గ్రామాల్లో పేదలకు బట్టలు, గొడుగులు, టార్చిలైట్లు, సోలార్‌లైట్లు అందజేస్తు న్నామన్నారు. పోలీసులశాఖకు కావలసింది గిరిజనుల అభివృద్ధి తప్ప ఇతర కార్యక్రమాలు కాదన్నారు. అదే విధంగా అనేక సంక్షేమ పథకాలపై గిరిజనులకు తెలియకపోయినా మారుమూల గ్రామాలకు వెళ్లినప్పుడు ఆ పథకాలను వారికి వివరిస్తున్నామన్నారు.

దీంతో వాటిరి దరఖాస్తు చేస్తున్నారన్నారు. ఆర్థికంగా వెనుకబడిన గిరిజనులకు ఉచితంగా చదివిస్తున్నామని తెలిపారు. పోలీసు శాఖపై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని ఆయన కోరారు.


## వార్డుల్లో అపారిశుధ్యం లేకుండా చర్యలు చేపట్టాలి

నర్సీపట్నం : ప్రస్తుతం రోగాలు అధికంగా విజృంభించడంతో ప్రతీ వార్డుల్లో అపారిశుద్యం లేకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్ పర్సన్ అనిత, వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు అన్నారు. మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి మున్సిపాలిటీ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డుల్లో డెంగ్యూ ప్రబలకుండా శానిటేషన్ పనులను ముమ్మరంగా చేయాలన్నారు. వర్షాలకు రోడ్లు బురదమయంగా ఉంటున్నాయని, సిమెంట్ బుగ్గి వేయాలని సూచించారు. ఏరియా ఆసుపత్రిలోని చెత్త, వ్యర్థాలను 27వ వార్డులోకి వేయడం సరి కాదని, పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ అనిత

## జగన్ సభకు విస్తృత ఏర్పాట్లు



అనకాపల్లి : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి సభకు భారీ ఏర్పాటు పూర్తి అయ్యాయి. బుధవారం నెహ్రూచౌక్ జంక్షన్‌లో బారీ బహిరంగ సభ ఏర్పాటు చేసారు. ఈసందర్భంగా మునగపాక మండలం నుండి బైపాస్ రోడ్డు దాటి అనకాపల్లిలో అడుగుపెడుతున్న జగన్‌కు ఘనస్వాగతం పలికేందుకు అవసరమైన అన్ని చర్యలు స్దానిక నాయకత్వం చేపట్టింది. డిజిటల్ బోర్డులు, బ్యానర్లు, స్వాగత ద్వారాలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసారు. అడుగడుగున బ్రహ్మరథం పట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నారు. ఓదార్పు యాత్ర అనంతరం రెండవ సారి అనకాపల్లి కి ప్రజా సంకల్పయాత్ర పాదయాత్రద్వారా విచ్చేస్తున్న జగన్‌కు భారీ స్వాగతం పలికి, అనకాపల్లి చరిత్రలో చిరస్థాయిలా నిలిచిపోయేలా నాయకులు చర్యలు చేపట్టారు. దంతులూరి దిలీప్ కుమార్, గుడివాడ అమర్‌నాథ్, వరుదుకల్యాణి, మందపాటి జానకిరామరాజు, గొర్లి సూరిబాబు, మళ్ల బుల్లిబాబు, తదితరులు ఏర్పాట్ల పర్యవేక్షణలో నిమగ్నమయ్యారు. సుమారు వేల మందితో నెహ్రూచౌక్ నిండిపోయేలా జనసమీకరణ చేస్తున్నారు. సాయంత్రం ఐదు గంటలకు జరిగే బహిరంగ సభను ఉద్దేశించి, ప్రసంగించే జగన్మోహన్‌రెడ్డి ప్రధానంగా అనకాపల్లి సమస్యలపై ప్రసంగించే అవకాశం ఉందని, తెలుస్తుంది. తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ విషయాన్ని ఇప్పటికే ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. జగన్ పాదయాత్ర కోసం కార్యకర్తలు అభిమానులు ఎదురుచూస్తున్న సమయం సమీపించడంతో అందిలోనూ ఆసక్తి పెరిగింది.

## 102 కేజీల గంజాయి పట్టివేత



నాతవరం : మంగళవారం ఉదయం నాతవరం మండలం యరకన్నపేట జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు కార్లలో తరలిస్తున్న గంజాయిని పట్టుకున్నామని నాతవరం ఎస్సై వి.సత్యనారాయణ తెలిపారు. ఈ రెండు కార్లలో 102 కేజీల గంజాయి ఉందన్నారు. గంజాయిని తరలిస్తున్న వారు నర్సీపట్నంకు చెందిన ముగ్గురు, రింతాడ ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ఒకరు పట్టుబడ్డారన్నారు. ఒకరు తప్పించుకు పారిపోయాడు. వీరి పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీమరిడిమాంభ పండగ



గాజువాక: పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ మరిడిమాంభ అమ్మవారి పండుగను భక్తుడు సుకవాసి బాబు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మందుగా మల్కాపురం ప్రధాన రహదారి వద్ద వేంచేసిన అమ్మవారికి కానుకలతో ఊరేగింపు కార్యక్రమం చేపట్టిన అనంతరం గుడి వద్దకు చేరు కొని ప్రత్యేకపూజలను నిర్వహించారు. అమ్మవారిక కానుకలను సమర్పించారు. ఈ సంధర్భంగా బాబు మాట్లాడుతూ అమ్మవారంటే కోర్కెలు తీర్చే అమ్మవారిగా నమ్మకమని, ఇంటి ఇలవేల్పుని అన్నారు. కుటుంబంలో ఏ శుభకార్యక్రమం జరిగిన ముందుగా అమ్మవారి అశీస్సులు పొందుతామని, అందుకు అమ్మవారికి కానులకలను సమర్పించి, పండుగను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు యం.అప్పారావు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర హెూంమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో మంత్రి మల్లాడి భేటి



యానాం: యానాం నియోజకవర్గంలో ఇటీవల సంభవించిన వరదలకు సంబంధించి నష్టం అంచనాపై ఒక కేంద్ర బృందాన్ని పంపాలని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు కోరారు. ముఖ్యమంత్రి వి. నారాయణస్వామి నేతృత్వంలో రెండు రోజు పర్యటనలో భాగంగా ఢిల్లీ వెళ్లడం జరిగింది. మంగళవారం మధ్యాహ్నం కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో భేటి అయ్యారు. ఈ సందర్భంగా యానాంలో జరిగిన వరద సంఘటనకు సంబంధించిన నివేధికను అందేచేశారు. ఈ సందర్భంగా మంతి మల్లాడి మాట్లాడారు. గతంలో వర్షాలకు సంబంధించి ఒక్కొక్క రేషన్‌కార్డుకు చెల్లించవలసిన రూ. 4 వేల నగదను వెంటనే విడుదలచేయాలని కోరారు. అయితే ఈ ప్రతిపాదనను రాష్ట్రపతికి పంపండం జరిగిందని బదులిచ్చారు. ప్రస్తుతం గౌతమి గోదావరి మధ్యలో గల ఐలాండ్ నెంబర్ 3, 5లకు శాశ్వత పరిరక్షణకు ఒక బృందాన్ని పంపించి వాటి ఆధారంగా శాశ్వత రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే కాలంలో సంభవించే వరదలను తట్టుకునే విధంగా ఐలాండ్ ప్రాంతాన్ని, సొసైటీ భూములకు కట్టుదిట్టమైన గట్టు ఏర్పాట్లుచేయాలన్నారు. వరద ప్రభావంతో దెబ్బతిన్న రోడ్లకు, పర్యాటక ప్రాంతాలకు నిధులు కేటాయించాలన్నారు. అయితే దీనిపై హెూంమంత్రి, హెూంశాఖ కార్యదర్శిలు సానుకూలంగా స్పందించారు. త్వరలో ఒక బృందాన్నిన పంపి తద్వారా పరిశీలిస్తామన్నారు. ఈ సందర్భంగా యానాంకు సంబంధించి పలు అంశాలను వివరించడం జరిగింది.

## కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రితో సిఎం నారాయణసామి, మంత్రి మల్లాడి బేటి

యానాం: కేంద్ర పాలిత ప్రాంతమైన యానాం నియోజకవర్గంలోని పలు చమురు సంస్థల కార్యకలాపాల వల్ల నష్టం వాటిల్లిన మత్స్యకారులకు చెల్లించాల్సిన నష్టపరిహారాన్ని విడుదలచేయాలని పుదుచ్చేరి ఆరోగ్య, మత్స్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి నారాయణసామి, మంత్రి మల్లాడీలు ఢిల్లీలోని కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌లో బేటీ అయ్యారు.

## రోటరీ క్లబ్ ఆద్వర్యంలో డస్ట్ బిన్‌లు పంపిణీ

అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం గ్రామంలో పర్యావరణ మరియు పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా అన్నవరం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అన్నవరం రావిచెట్టు సెంటర్ వద్దగల మండల పరిషత్ మరియు జిల్లాపరిషత్ హైస్కూల్ నందు మరియు దేవస్థానం జూనియర్ కాలేజీలకు సుమారు 20 డస్ట్ బిన్ లను పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఎం.సూర్యనారాయణ(రవి మాష్టారు), సెక్రటరీ సరమర్ల. మధు బాబు, క్లబ్ సభ్యులు గంటసాల.వెంకట్,ఆరై భాస్కర్ ప్రసాద్, ఉపాధ్యాయులు నిర్మలాకుమారి, శ్రీను, సుబ్రహ్మణ్యం మరియు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డొంకాడ.గిరి, వెంకట్రాజు, శర్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సత్యదేవుని ప్రసాద తయారీ భవనానికి శంఖుస్థాపన

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో సుమారు 3 కోట్ల వ్యయంతో నిర్మించనున్న శ్రీ స్వామివారి ప్రసాదము తయారీ భవన నిర్మాణానికి శంఖుస్థాపన కార్యక్రమం నేడు ఉదయం 8.08 ని. లకు వైభవంగా జరగనుంది. ఈ భవన నిర్మాణ కార్యక్రమానికి అయ్యే మొత్తం వ్యయం దేవస్థానం పాలకమండలి సభ్యులు, లలితా ఇండస్ట్రీస్ ఎండీ మట్టే.సత్య ప్రసాద్ విరాళముగా ఇవ్వనున్నారు. ఈ ప్రసాదము తయారీ భవన నిర్మాణము 6 మాసాలలో పూర్తి చేస్తానని భవన నిర్మాణ దాత శ్రీ మట్టే.సత్య ప్రసాద్ తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ

## చైర్మన్ రాజా సూరిబాబురాజు



పెద్దాపురం: పట్టణ ప్రజల ఆరోగ్యం, అభివృద్ధి వారి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని పెద్దాపురం మునిసిపల్ చైర్మన్ రాజా సూరిబాబురాజు అన్నారు. మంగళవారం ఉదయం మునిసిపల్ కౌన్సిల్ హాలులో జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఆయన అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. ఈ సమావేశంలో ప్రధానమైన ఆరోగ్య, వైద్య, త్రాగునీరు, ఆహార సమస్యలపై చర్చజరిగింది.

24వ వార్డు కౌన్సిలర్ అడ్వకేట్ పేరి శెట్టి మృత్యుంజయరావు మాట్లాడుతూ పట్టణంలో మాంసం అమ్మకాలు, నిబంధనలు పాటించకుండా విచ్చలవిడిగా జరుగుతున్నాయని శానిటరీ ముద్ర లేని మాంసాలు అమ్మెవాటిని నిరోధించి, అటువంటి దుకాణాల లైసెన్సు రద్దుచేసి, వారి చర్యలు తీసుకోవాలని కోరారు.

7వ వార్డు కౌన్సిలర్ విజ్జపురాజ శేఖర్ మాట్లాడుతూ పురసేవలు అందుబాటులో తేవాలని, పబ్లిక్ లెట్రిన్లుపై శ్రద్ధ చూపాలని, ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని ప్లాస్టిక్ అమ్మకాలు నిషేధించాలని కోరారు.

ప్రధానంగా జి.ఓ. 279 ప్రకారం పారిశుద్ధ్య కాంట్రాక్టు సిబ్బంది సమస్యల పరిష్కారంపై పలువురు కౌన్సిలర్లు తమ అసంతృప్తి వ్యక్తం చేశారు. కౌన్సిలర్లు అభిప్రాయం ప్రభుత్వానికి తెలపాలని కోరారు. ఏరియా ఆసుపత్రిలో వైద్యులను నియమించాలని, విద్యుత్ సమస్య పరిష్కరించాలని కోరారు. వీటిపై చైర్యన్ స్పందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యమని పట్టణం ప్రజల అన్ని సౌకర్యాలు కలిగించడానికి తప్పక మనం అందరం కృషిచేయ్యాలని సమావేశంలో కోరారు.

# ఆంధ్ర చైతన్య పార్టీ 12 అసెంబ్లీ స్థానాలకు పోటీ




భీమునిపట్నం: భీమునిపట్నం చిన్న బజార్ లో ఉన్న ఆంధ్ర చైతన్య పార్టీ కార్యాలయంలో సమావేశం జరిగింది ఆంధ్ర చైతన్య పార్టీ అధ్యక్షులు రామానాయుడు మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్తరాంధ్ర నుండి 12 అసెంబ్లీ స్థానాలకు పోటీ చేయనున్న అని ఆయన అన్నారు వాటిలో భీమిలి గజపతినగరం నియోజకవర్గాల నుంచి అభ్యర్థిగా తాను పోటీ చేస్తానని మిగిలిన స్థానాల్లో విశాఖ తూర్పు విజయనగరం జిల్లాలో ఎస్.కోట నెల్లిమర్ల విజయనగరం శ్రీకాకుళం జిల్లాలో టెక్కలి పాలకొండ రాజాం నరసన్నపేట నియోజకవర్గాలకు పోటీ చేసేందుకు ఎంపిక చేశామని వీటిలో ఎనిమిది నియోజక వర్గాల్లో పోటీ చేస్తామని అభ్యర్థులను ఖరారు చేశామని రామానాయుడు తెలిపారు పార్టీ నాయకులు సునీత శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మండలంలో మంచినీటి కొరత

కొత్తపల్లి: కొత్తపల్లి మండలంలో గత మూడురోజులుగా మంచినీళ్ల కోసం ప్రజలు ఎదురుచూపులు చూస్తున్నారు కొత్తపల్లి మండలంలో సూరత్ చెరువు ట్యాంక్ నుండి మండలానికి మంచినీటిని సరఫరా చేస్తున్నారు మూడు రోజులుగా మంచినీళ్లు లేక వంట చేసుకోవడం కష్టం అవుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా వాటర్ పైప్లైన్ లో లీకేజీలు ఉన్నప్పటికీ అది చిన్నపాటి గా ఉన్నప్పుడు కాంటాక్ట్ పట్టించుకోవడంలేదని అది పెద్దది వాటర్ సరఫరా నిలిపి వేసి ప్రజల్నిఇబ్బంది దాస్తున్నారని వాటర్ రాక పోవడం వల్ల స్కూల్ పిల్లలు ఉన్నవాళ్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది అని అదే విధంగా కాంట్రాక్టు నిర్లక్ష్యమే వాటర్ సరఫరా కారణమవుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## జిల్లా నూతన జాయింట్ కలెక్టర్-2 పదవీబాధ్యతలు స్వీకారం

కాకినాడ: జిల్లా నూతన జాయింట్ కలెక్టర్-2గా చందక సత్తిబాబు మంగళవారం ఉదయం పదవీబాధ్యతలు స్వీకరించారు. ఉదయం జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం ఆయన జాయిన్ అయ్యారు. విశాఖపట్నం, ఎపిఐఐసిలో డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న ఆయన పదోన్నతిపై జిల్లాలో నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా గురించి తనకు అవగాహన ఉందని, జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా స్ఫూర్తిదాయకమైన మార్గదర్శకత్వంలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు సమగ్రంగా అందేలా శక్తివంచనలేకుండా కృషిచేస్తానని తెలిపారు. నూతనంగా పదవిలో చేరిన సత్తిబాబుకు డిఆర్ఓ ఎస్‌విఎస్ సుబ్బలక్ష్మి, ఎఓ భీమారావు, ఎస్‌సిఎస్‌టీ రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జిఆర్ టాగూర్, కలెక్టరేట్ సెక్షన్ అధికారులు, జిల్లా అధికారులు కలసి అభినందనలు తెలియజేశారు.

# వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేసిన మంత్రి గంటా



భీమునిపట్నం: భీమునిపట్నం మంత్రివర్యులు శ్రీ గంటా శ్రీనివాసరావు ఈ రోజు తగరపువలసలో వికలాంగులకు చేయూత ట్రస్టు ద్వారా 234 మందికి బస్ పాసులు, 174 మందికి రైల్వే పాసులు, 150 మందికి సదరమ్ సర్టిఫికెట్లు, 35 మందికి ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్టు వారి సేవలను మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ ఇన్చార్జి విజయ్ బాబు, తెలుగు మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి, గిడ్డంగుల డైరెక్టర్ మణిశంకర్ నాయుడు,కోరాడ రాజ బాబు, భీమిలి, తగరపువలస డివిజన్ టి.డి.పి అధ్యక్షులు గంటా నూకరాజు, కొప్పుల.రమేష్, గిడుతూరి.శ్రీనివాసరావు, కొప్పుల కృష్ణ, దేముల్లు, యరబాల అనిల్ ప్రసాద్, రవ్వ వెంకట్రావు, చిలకా నర్సింగరావు, కెఎన్‌ఎమ్ సుధాకర్, తమ్మిన సూరిబాబు సోషల్ మీడియా కో ఆర్డినేటర్ వెంకటేష్, ఆదిమూలం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పై జాయింట్ కలెక్టర్ విచారణ



భీమునిపట్నం: భీమిలిలో గురుకుల పాఠశాలలో గతంలో జరిగినటువంటి కలుషిత ఆహారం వండి పెట్టడం వలన అనారోగ్యానికి గురైనటువంటి సంగతి అందరికీ తెలిసిందే మంగళవారం ఉదయం జాయింట్ కలెక్టర్ అట్టాడ సిరి అవిషయంపై ఆమె ఆవిషయం పై పాఠశాలలో వున్న విద్యార్థులను ఉపాధ్యాయులను ఆరోజు పిల్లల అనారోగ్య గురి కావడానికి కారణం అడిగి తెలుసుకున్నారు.

ఆమె గురుకుల పాఠశాలలకు వచ్చారని తెలుసుకున్న వై.సి.పి. భీమిలి పట్టణ అధ్యక్షులు అక్రమాని. వెంకట్రావు ఆమెను కలిసి ఆహారం తయారు చేయటంవలన ఇటువంటి సంఘటన జరిగిందని. దీనికి కారణమైన గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే జనసేన పార్టీ భీమిలి నాయుకులు అలీవర్ రాయ్ ఆమెని కలిసి 2 సీడిలలో ఆరోజు చిత్రీకరించిన వీడియోస్ మరియు ఫోటోలను అందజేశారు. దీనికి కారణమైన అధికారుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఇన్ చార్జ్ ప్రిన్సిపాల్ ఎల్.శ్రీనివాసరావు, ఆర్.ఎం.ఎస్.ఏ. ఏ.డి రమా జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

## కేరళ వరద బాదితులకు విద్యార్థుల సహకారం అభినందనీయం

### కళాశాలల అభివృద్ధి కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి

రావులపాలెం: ఇటీవల వరదల కారణంగా పూర్తిగా దెబ్బతిన్న కేరళను ఆదుకోవాలంటూ విద్యార్థులు విరాళాలు సేకరించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శని, ఆది, సోమ వారాలలో ఊబలంక, రావులపాలెం, వెదిరేశ్వరం గ్రామాల్లో వరద బాదితుల సహాయార్ధం రూ.53,986/- రూపాయలు సేకరించినట్లు ప్రిన్సిపాల్ బి.వై.ఎన్.వి. ప్రసాద్ తెలిపారు. ఈ మొత్తాన్ని కేరళ సిఎమ్ రిలీఫ్ ఫండ్ అకౌంటుకు జమచేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భముగా కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి, మన్యం పర్వత వర్ధనరావు, ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, కళాశాల సిబ్బంది, కళాశాల అభివృద్ధికమిటీ సభ్యులు తదితరులు విద్యార్థులను అభినందించారు.

# వెంకన్న అన్నదాన ట్రస్ట్‌కు రూ.5 లక్షలు విరాళం



రావులపాలెం: కోరిన వెంటనే వరాలిచ్చే వాడపల్లి వెంకన్న ఆలయ నిత్యాన్నదాన ట్రస్ట్‌కు విరాళాల వెల్లువ కొనసాగుతుంది. ఆలయ విశిష్టత తెలుసుకున్న లక్షలాది మంది భక్తులు ఆలయానికి చేరుకొని ఏడు శనివారముల వ్రతం ఆచరించి మొక్కలు తీర్చుకుంటున్నారు. రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు స్వామి దర్శనార్థం ఆలయానికి వచ్చే భక్తులకు భోజన వసతి కల్పించేందుకు ఆలయ చైర్మన్ కరుటూరి నరసింహారావు, కార్యనిర్వహణాధికారి ముదునూరి సత్యనారాయణరాజులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఏర్పాటు చేస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమానికి మంగళవారం వైఎస్సార్సీపి రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, ప్రశాంతి రెడ్డి దంపతులు 5 లక్షల రూపాయలు విరాళం అందించారు. ఈ మొత్తాన్ని కొత్తపేట శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి స్వగృహం వద్ద ఆలయ కార్యనిర్వహణాధికారి ముదునూరి సత్యనారాయణరాజుకు అందజేసారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి కర్రి నాగిరెడ్డి, ఎమ్‌పిటిసి ఓదూరి సత్యవతి దానయ్య, మైగాపుల వెంకటేశ్వరరావు, అంబటి రాఘవులు, పడాల మల్లిఖార్జునరెడ్డి, సూపరింటెండెంట్ మీసాల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టిడీపీ హయాంలోనే అనంతగిరి అభివృద్ధి

### మండలప్రజాపరిషత్ అద్యక్షురాలు గుజ్జెలపైడితల్లి

అనంతగిరి: తెలుగుదేశం ప్రభుత్వం, శాసనసభ్యులు కిడారి సర్వేశ్వరవురాత్రి పగలు రాత్రులు కష్టించి తనకున్న ఛాయాణిక్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తితో మండలం, గ్రామాభివృద్ధికి అనేక నిధులు తెస్తున్నారని ఇది వరకు ఎన్నడూ జరగని అభివృద్ధి ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరుగుతుందని ఏమండలానికి లేనివిధంగా నిధులు తీసుకొచ్చి అభివృధి పనులు చేపడుతున్నారని అనంతగిరి ఎమ్ పీ పి గుజ్జెలపైడితల్లి అన్నారు. అలాగే మండలంలో117 గ్రామాలలో24 గ్రామపంచాయతీ పరిధిలో 8కోట్ల 77లక్షల 50,000/-రూపాయలు మండలంలో గ్రామాలకు ఒక్కొక్క గ్రామానికి 7.5 లక్షలు ఖర్చుపెట్టి సోలార్. మోటారు ద్వారా మంచినీరు సౌకర్యం కల్పిస్తున్నామని టెండర్లు పూర్తి అయ్యి పనులుకుడా ప్రారంభించారని ఎమ్పీపి అన్నారు. ఇదివరకు ఏ శాసనసభ్యులు చేయలేని విధంగా ఇప్పుడు ఎమ్మెల్యే అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే ఓర్వలేని ప్రతి పక్షాలు అభివృద్ధిని అడ్డు కొనేవిధంగా చౌకబారు ఆరోపణలు, ధర్నాలు, అసత్యప్రచారాలు చేయడంసరి కాదని వాటిని మాని ప్రజాలాభివృద్ధికి తోడ్పాటు అందేలా సలహాలు సూచనలు ఇవ్వాలని ఎమ్ పీ పి పైడితల్లి అన్నారు. ఈ కార్యక్రమములో అనంతగిరి మండల పార్టీ అద్యక్షుడు అంటిపర్తి బుజ్జిబాబు కార్యదర్శి ఆనందరావు శిరగం రామునాయుడు పాల్గొన్నారు.

# తాణాంలో చంద్రన్న బీమా అందజేత



పరవాడ: పరవాడ మండల తాణాం గ్రామంలో రొంగలి శ్రీరాములు అనారోగ్యము కారణంగా మంగళవారము మృతి చెందారు. దహన ఖర్చులు నిమిత్తము వారు సతీమణి రొంగలి మంగకు ఐదువేలు రూపాయలు చంద్రన్న బీమాను జిల్లా ప్రాదేశిక సభ్యులు పైల జగన్నాదరావు, ఎఫ్‌సిఐ మెంబర్ పైల సన్యాశిరాజు చేతులు మీదగా పంపిణీచేసారు. మిగతా ఇరవై ఐదు వేలు రూపాయాలును నామినీ బ్యాంక్ ఖితాలో జమచేస్తామనిబీమిమిత్రహేసు రత్నం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ పైల రామారావు మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గున్నారు.

## కాంట్రక్ట్ కార్మికులపిల్లలుకు ఎన్టీపిసిచేయూత

పరవాడ: నేషనల్ దర్మల్ పవర్ విద్యుత్ కేంద్రంలోపనిచేస్తున్న కాంట్రక్ట కార్శికులు పిల్లలుకు పదివతరగతిలోఉత్తీర్ణీత శాతం పొందిన విద్యర్థులుకు ఎన్‌టిపిసి స్కాలర్ షిప్ ఇచ్చి చేయూతనిస్తుంది. స్వాతంత్ర్యదినోత్సవ వేడుకుల్లో బాగంగా మంగళవారము సంగమం భవన్ లో జరిగీన కార్యక్రమంలో పది, పన్నెండువతరగతి చదువుచున్న ఉత్తమ విద్యర్థులుకు ఎన్టీపిసి జి.జీ.ఎమ్. అరూప రతన్ మైతీ చేతులు మీదగా నూటయాభైఐదుమంది విద్యర్థులుకు మూడులక్షల పదిహేను వేలు రూపాయాలను అందజేసారు. ఈ సందర్భంగా మైతీ మాట్లడుతూ పర్మినెంట్ ఉద్యోగస్తుల పిల్లలుతో సమానంగా కాంట్రాక్ట కార్మికుల పిల్లలు సమానమే అనే నినాదంతో ఎన్టీపిసి ముందు అడుగు వేస్తుందని అన్నారు.

# చిత్రభాను

## ఔను..ప్రేమలో ఉన్నా!



మన కథానాయికలు తమ ప్రేమ వ్యవహారాల గురించి అంత ఈజీగా స్పందించరు. ప్రియుడెవరని ప్రశ్నిస్తే సమాధానాన్ని దాటవేసే ప్రయత్నం చేస్తారు. అయితే బాలీవుడ్ ముద్దుగుమ్మ అలియాభట్ మాత్రం తన లవ్ఎఫైర్ గురించి చెప్పకనే చెప్పింది. రణభీర్‌కపూర్‌తో తాను ప్రేమలో ఉన్నట్లు అన్యాపదేశంగా సెలవిచ్చిందీ సుందరి. రణభీర్‌కపూర్, అలియాభట్‌లు గత కొంతకాలంగా ప్రేమలో ఉన్నారని బాలీవుడ్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈ జంట ఇంతరకు తమ అనుబంధం గురించి ఎక్కడా పెదవి విప్పలేదు. వీరిద్దరి పెళ్లి గురించి కూడా బాలీవుడ్ వర్గాల్లో వార్తలొచ్చాయి. ముంబయిలోని ప్రైవేట్ సినీ వేడుకల్లో ఈ ప్రేమజంట చెట్టపట్టాలేసుకొని తిరుగుతూ కనిపించారు. దాంతో వీరి ప్రేమ నిజమే అని గుసగుసలు వినిపించాయి. ఇటీవల ఓ జాతీయ ఛానల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో రణభీర్‌కపూర్‌తో ప్రేమాయణం గురించి అలియాభట్ స్పందించింది. మీరు రణభీర్‌తో ప్రేమలో ఉన్నారట కదా అని అడగ్గా నిజమే..ప్రస్తుతం నేను సింగిల్‌గా మాత్రం లేను. ప్రేమానుబంధాన్ని పరిపూర్ణంగా ఆస్వాదిస్తున్నాను అని చెప్పింది. రణభీర్‌కపూర్ పేరు ప్రస్తావించకున్నా ఈ భామ అతగాడిని ఉద్దేశించే ఈ మాటలు చెప్పిందని అంటున్నారు. ప్రస్తుతం ఈ జంట కలిసి బాలీవుడ్‌లో బ్రహ్మాస్త్ర అనే చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమాతో పాటు అలియాభట్ గల్లీబాయ్, కళాంక్ చిత్రాల్లో నటిస్తున్నది.

## నా టైమ్ మొదలుకాలేదు!



ధైర్యం, అహంభావం మెండుగా కలిగిన సత్యభామ అనే యువతిగా ఏ నర్తనశాల సినిమాలో కనిపిస్తాను. తనకు ఎదురైన కష్టనష్టాలను స్వయంగా ఎదుర్కొనే మనస్తత్వం కలిగి శక్తిమంతంగా నా పాత్ర సాగుతుంది అని చెప్పింది యామిని భాస్కర్. ఆమె కథానాయికగా నటిస్తున్న చిత్రం ఏ నర్తనశాల. నాగశౌర్య కథానాయకుడిగా నటించారు. శ్రీనివాస్ చక్రవర్తి దర్శకుడు. ఉషా ముల్పూరి నిర్మాత. ఈ నెల 30న ఈ చిత్రం విడుదలకానుంది. సోమవారం హైదరాబాద్‌లో యామిని భాస్కర్ పాత్రికేయులతో ముచ్చటిస్తూ కృష్ణవంశీ సినిమాల తరహాలో ప్రతి పాత్రకు ప్రాధాన్యమున్న కథ ఇది. అమ్మాయిలకు సెల్ఫ్‌డిఫెన్స్‌లో శిక్షణ ఇచ్చే ఓ యువకుడికి, ఇద్దరు యువతులకు మధ్య ఉన్న సంబంధమేమిటన్నది ఆసక్తిని పంచుతుంది. ఈ సినిమాలో యాక్షన్ సన్నివేశాల్లో డూప్ లేకుండా నటించాను. అవన్నీ కొత్త అనుభూతి పంచుతాయి. కథానాయికగా ఈ చిత్రం నాకు మంచి పేరును తీసుకొస్తుందనే నమ్మకముంది. విజయవాడ నా స్వస్థలం. దేవదాస్ కనకాల వద్ద నటనలో శిక్షణ తీసుకున్నాను. కీచక సినిమాతో కథానాయికగా పరిచయమయ్యాను. తెలుగు అమ్మాయిలకు అవకాశాలు రావనేది అవాస్తవం. అందం, ప్రతిభతో పాటు కష్టపడేతత్వం ఉన్నవారు ఎవరైనా ఇండస్ట్రీలో రాణిస్తారు. నా సినీ ప్రయాణం ఇష్టంగా, కష్టంగా సాగుతుంది. ఇంకా నా టైమ్ మొదలవ్వలేదని అనుకుంటున్నాను. భవిష్యత్తులో అభినయానికి ప్రాధాన్యమున్న మంచి పాత్రలతో ప్రతిభను నిరూపించుకోవాలనుంది. ప్రస్తుతం మారుతి నిర్మాణంలో రూపొందుతున్న భలే మంచి చౌకబేరమ్ సినిమాలో నటిస్తున్నాను అని తెలిపింది.

## కోకిల పోరాటం



నయనతార కథానాయికగా నటించిన తమిళ చిత్రం కొలమావు కోకిల. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకుడు. లైకా ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించింది. ఈ చిత్రం తెలుగులో కోకోకోకిల పేరుతో అనువాదమవుతున్నది. ఈ నెల 31న విడుదలకానుంది. ఈ చిత్రం తమిళంలో ఇటీవలే విడుదలై చక్కటి ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంది. లేడీ సూపర్‌స్టార్ నయనతార అభినయం అందరిని ఆకట్టుకుంటున్నది. ఓ పేద కుటుంబానికి చెందిన అమ్మాయి అనుకోకుండా ఓ స్మగ్లింగ్ గ్యాంగ్ వలలో పడుతుంది. అక్కడి నుంచి ఆమె ఎలా తప్పించుకుంది? ఈ క్రమంలో ఎదురైన పరిణామాలేమిటన్నదే చిత్ర ఇతివృత్తం. విజయన్ ఛాయాగ్రహణం, అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం ప్రత్యేకకార్షణగా నిలుస్తాయి. తెలుగు ప్రేక్షకుల్ని కూడా ఈ సినిమా మెప్పిస్తుందనే విశ్వాసం ఉంది అని నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ పేర్కొంది.

## 100కోట్ల క్లబ్‌లో గీత గోవిందం



బాక్సాఫీస్ వద్ద గీత గోవిందం విజయదుందుభి మోగిస్తున్నది. అప్రతిహత వసూళ్లతో దూసుకుపోతున్నది. ఆదివారంతో (12రోజుల్లో) ఈ చిత్రం వందకోట్ల క్లబ్‌లో చేరిపోయి సంచలనం సృష్టించింది. తెలుగు చిత్రసీమలో కొందరు అగ్రహీరోలు మాత్రమే వందకోట్ల క్లబ్‌లో ఉన్నారు. కెరీర్ తొలినాళ్లలోనే ఈ ఫీట్‌ను సాధించి యువ హీరో విజయ్ దేవరకొండ సరికొత్త రికార్డు సృష్టించారు. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక, ఓవర్సీస్‌లో ఈ చిత్రం విజయపరంపరను కొనసాగిస్తున్నది. ఇప్పటికే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 12 రోజుల్లో 102 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. ఫీల్‌గుడ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ చిత్రంలో నాయకానాయికలు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న మెస్మరైజింగ్ పర్‌ఫార్మెన్స్‌కు ప్రేక్షకులు మంత్రముగ్ధులవుతున్నారు. చక్కటి హాస్యం, కుటుంబ భావోద్వేగాల మేళవింపుతో దర్శకుడు పరశురామ్ ఈ చిత్రాన్ని తీర్చిదిద్దిన విధానానికి సర్వత్రా ప్రశంసలు లభిస్తున్నాయి. జీఏ2 ఫిల్మ్స్ పతాకంపై బన్ని వాసు ఈ చిత్రాన్ని నిర్మించగా, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పకుడిగా వ్యవహరించారు.





## హనీమూన్ నుంచి అలా పారిపోయాడు.. భర్త గురించి కాజోల్!



బాలీవుడ్ తారలు కాజోల్, అజయ్ దేవగన్ 1999లో ప్రేమించి పెళ్లి చేసుకొన్నారు. వారి దాంపత్య జీవితానికి 20 ఏళ్లు గడిచాయి. న్యాసా, యుగ్ అనే ఇద్దరు పిల్లలతో వారి జీవితం సంతోషంగా సాగుతున్నది. పెళ్లి తర్వాత సినిమాలకు తాత్కాలికంగా స్వస్తి చెప్పారు. ప్రస్తుతం కాజోల్ సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించారు. ప్రస్తుతం హెలికాప్టర్ ఈలా అనే చిత్రంలో నటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆ ఆసక్తికరమైన సంఘటనను వెల్లడించారు. పెళ్లికి ముందే హనీమూన్ కోసం వరల్డ్ టూర్‌కు వెళ్దామని అజయ్ దేవగన్‌కు కాజోల్ కండిషన్ పెట్టింది. పెళ్లి చేసుకొన్న తర్వాత రెండు నెలలపాటు హనీమూన్‌కు వెళ్లాం. మొదట ఆస్ట్రేలియా నుంచి మొదలుపెట్టి లాస్ ఏంజెలెస్ ఆ తర్వాత లాస్ వెగాస్‌కు వెళ్లాం. ట్రిప్ సరదాగా జరుగుతుండగా మధ్యలోనే ఇంటికి వెళ్లిపోదామని అజయ్ షాకిచ్చాడు. అనారోగ్యమని అజయ్ దేవగన్ గ్రీస్ నగరంలో ట్రిప్ ఎంజాయ్ చేస్తుండగా సడన్‌గా ఓ రోజు ఇండియాకు వెళ్లిపోదాం అని అజయ్ చెప్పడంతో దిమ్మతిరిగింది. కారణమేమిటంటే.. ఇప్పటికే 40 రోజులు గడిచపోయాయి. నేను బాగా అలసి పోయాను అని చెప్పాడు. ఇలాంటి నేపథ్యంలో ఓ ఉదయం పొద్దున్నే లేచి నాకు తలనొప్పి, జ్వరంగా ఉంది అని చెప్పాడు. మధ్యలోనే అలా తిరిగి వచ్చాం ఏదో హోమ్ సిక్ ఉందని నేను భావించాను. మందులు వేసుకొంటే తగ్గిపోతుందని చెప్పాను. అదేమీ పట్టించుకోకుండా ఇంటికి వెళ్లిపోదా అనే పదే పదే చెప్పడం ప్రారంభించాడు. దానికి నేను చిరాకుగా తలనొప్పి లేస్తే హనీమూన్ క్యాన్సిల్ చేసుకొంటారా అని అడిగాను. ఆ తర్వాత మధ్యలోనే తిరిగి వచ్చాం అని కాజోల్ చెప్పారు. 1999లో కాజోల్ వివాహం 1994 నుంచి కాజోల్, అజయ్ దేవగన్ డేటింగ్ చేయడం ప్రారంభించారు. 1999లో ఓ ప్రైవేట్ కార్యక్రమంగా జరిగిన వేడుకలో పెళ్లి చేసుకొన్నారు. సినీ ప్రముఖులను ఎవరినీ పిలువకుండా కేవలం కాజోల్, అజయ్ కుటుంబ సభ్యులే హాజరయ్యారు. ం

# ప్రజాసేవకే మొదటి ప్రాధాన్యత

- సామాజిక దృక్పథంతో యువత మెలగాలి
- ఘనంగా బొగ్గు శ్రీను జన్మదిన వేడుకలు
- బొగ్గు శ్రీను పిలుపు మేరకు 202 మంది స్వచ్ఛందంగా రక్తదానం
- ముఖ్య అతిథిగా హాజరైన ఇండియా ప్రజాబంధు పార్టీ జాతీయ అధ్యక్షుడు ఓఫిర్







విశాఖ సిటీః దైనందిన కార్యక్రమాలు బాధ్యతగా నిర్వర్తిస్తూనే ప్రజా సేవకే మొదటి ప్రాధాన్యతనిస్తానని సంఘ సేవకుడు, ఉత్తర నియోజకవర్గ జనసేన నాయకుడు బొగ్గు శ్రీను తెలియజేశారు. మంగళవారం బొగ్గు శ్రీను జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రేటర్ విశాఖ, బర్మా కాలనీ, జై భారత్ నగర్‌లో బొగ్గు శ్రీను మిత్రమండలి ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో బొగ్గు శ్రీను పాల్గొన్నారు. ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో యువ నాయకుడు బొగ్గు శ్రీను పిలుపు మేరకు నగర నలుమూలల నుండి 202 మంది యువకులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియా ప్రజాబంధు పార్టీ జాతీయ అధ్యక్షుడు అద్దంకి రంజిత్ ఓఫిర్ హాజరై బొగ్గు శ్రీనుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంజిత్ ఓఫిర్ మాట్లాడుతూ యువత పట్ల ఇంతటి ప్రేమాభిమానాలు చూపిస్తున్న బొగ్గు శ్రీను మున్ముందు ప్రజా జీవితంలో మరింత ఎదగాలని ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో బొగ్గు శ్రీను మాట్లాడుతూ శాంతిదూత నోబెల్ గ్రహీత మదర్ థెరిస్సా ఆశయ సాధనలో భాగంగా పలు సామాజిక కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. పుట్టిన రోజు అంటే విందులు, చిందులే కాకుండా ప్రజా సంబంధిత, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేయలాని ఆయన పిలుపునిచ్చారు. తన పిలుపునకు స్పందించి 202 మంది యువత రక్తదానం చేయడం సామాన్యమైన విషయమేమీ కాదని, ఈ మహాయజ్ఞంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ పేరుపేరునా తనవంతు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం బొగ్గు శ్రీనుకు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో నగర కాంగ్రెస్ పార్టీ మహిళాధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర జనరల్ సెక్రటరీ బొడ్డేటి అనూరాధ, ఎస్ఐ రమేష్, 41వ వార్డు టీడీపీ యువ నాయకుడు కార్తీక్ (కుట్టు), జనసేన నాయకుడు బొడ్డేపల్లి రఘు, బొగ్గు శ్రీను మిత్రమండలి సభ్యులు కిరణ్ కుమార్, మర్రిపాలెం చిన్న, శిద్ధు, ఎస్. బాబు, జైభారత్ నగర గ్రామ సంక్షేమ సేవా సంఘం ఉపాధ్యక్షుడు కాండ్రేగుల శివ అప్పారావు, పుక్కళ్ల ప్రసాద్, పిల్లి రాజు, ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ నుండి డాక్టర్ పిఎస్ వసంతరావు, డా. సావిత్రి, పీఆర్వో యోగానంద్ మరియు అధికారులు, అభిమానులు పాల్గొన్నారు.

## బొగ్గుశ్రీనుకు డాక్టరేట్



విశాఖపట్నం : ప్రముఖ సంఘ సేవకులు, విశాఖ ఉత్తర నియోజకవర్గం జనసేన నాయకులు బొగ్గు శ్రీనుకు డాక్టరేట్ ను ప్రధానం చేశారు. ఫిఫ్త్ టౌన్ పోలిస్ స్టేషన్ సమీపంలో వున్న కేరళా కళాక్షేత్రం లో మంగళవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో యునైటెడ్ టెక్నాలజకల్ రిసెర్చ్ యూనివర్సిటీ అనుబంధమైన ది న్యూ లైఫ్ టెక్నాలజకల్ కాలేజీ ఈ అవార్డు ను ప్రదానం చేసింది.

జోసఫ్ , ఇండియా ప్రజా బంధు పార్టీ జాతీయ అధ్యక్షులు అద్దంకి రంజిత్ ఓపిర్ సమక్షంలో ఈ ఆవార్డును ప్రధానం చేశారు. కార్యక్రమంలో కాశీ బాలయ్య,వేల్పుల సత్యనారాయణ, జి సైమాన్, వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు, శివ అప్పారావు, పిల్లి రాజు, పుక్కళ్ళ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా బొగ్గు శ్రీను మిత్రమండలి ఆధ్వర్యంలో 41 కేజీల బారీ కేక్ కట్ చేశారు.

### కొత్త జాలరిపేటలో

## నేడు ఉచిత వైద్య శిబిరం

విశాఖ సిటీః ఉత్తరాంధ్ర చర్చా వేదిక దక్షిణ నియోజకవర్గం కన్వీనర్ కె. వేణుగోపాల్ (జనప్రియ) ఆధర్యంలో కళా ఆసుపత్రి సౌజన్యంతో నగరంలోని కొత్తజాలరిపేట అంగన్‌వాడీ భవనంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కళా ఆసుపత్రి యాజమాన్యం తెలియజేసింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వాటికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేస్తామని అన్నారు.

వైద్య రంగంలో నిష్ణాతులైన సుమారు 20 మంది వివిధ విభాగాల ప్రత్యేక నిపుణులైన డాక్టర్లు ఈ వైద్య శిబిరంలో పాల్గొనాలని వారు కోరారు.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

## రాజకీయంగా దూసుపోతున్న బుల్లిబాబు

### వైసిపిలో కీలక వ్యక్తిగా ఎదిగిన వైనం



అనకాపల్లి: వైఎస్సార్‌సిపి జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు రాజకీయంగా దూసుకు పోతున్నారు. అనకాపల్లి వైసిపిలో ఇప్పటికే ఒక కీలకమైన వ్యక్తిగా ఎదిగారు. ప్రతి పక్ష నాయకునిగా తెలుగుదేశం పార్టీపై నిరంతరం పోరాడుతూ అధికార పార్టీని దడపుట్టిస్తు న్నారు. కశిం కోట మండల వ్యాప్తంగా వైసిపిని ఎంతో బలపర్చి అనకాపల్లిలో కూడా పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్నారు. ఆర్ఈసిఎస్‌లో జరిగే అవినీతి విషయంలో గాని దేవాలయ భూముల పరిరక్షణ విషయంలో గాని ఆయన చేసిన పోరాటం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది. అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయించైనా సరే అధికార పార్టీ దుర్మార్గాలపై పోరాడుతూ అదే క్రమంలో వైసిపి ఎప్పటికప్పుడు మరింత బలోపేతం చేస్తూ వస్తున్నారు. 29వ తేదీన బుధవారం జగన్ పాదయాత్ర అనకాపల్లి చేరుకోనున్న తరుణంలో కార్యక్రమం విజయవంతం చేసే దిశగా కృషి చేస్తున్నారు. కేవలం కశింకోట గ్రామం నుండే 4000 మందిని జగన్ పాదయాత్రకు తీసుకు వచ్చేలాగా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ఆశయ సాధనలో గాని వైసిపికి జవసత్వాలు నింపే విషయంలో ఎంతో కృషి చేస్తున్న బుల్లిబాబుకి తప్పక పార్టీలో సముచిత స్థానం లభిస్తుంది అని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రేటరు మలేరియా విభాగంలో మహిళా ఉద్యోగులను కొనసాగించండి

### మంత్రి గంటాకు జి.వి.యం.సి. గుర్తింపు యూనియన్ విజ్ఞప్తి

### సానుకూలంగా స్పందించిన మంత్రి గంటా



విశాఖపట్నం : మహా విశాఖ నగరపాలక సంస్థ మలేరియా విభాగంలో అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో సేవలందిస్తున్న మహిళా కార్మికులను కొనసాగించాలని మంత్రి గంటా శ్రీనివాసరావును జి.వి.యం.సి. గుర్తింపు సంఘం కోరింది. మంగళవారం ఉదయం మంత్రి గంటాను ఆయన నివాసం వద్ద గుర్తింపు యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎం. ఆనందరావు సారథ్యంలో మహిళా కార్మికులు మంత్రి గంటాను కలుసుకొని తమ సమస్యలను తెలియజేశారు. ఎన్నో ఏళ్లుగా అవుట్‌సోర్సింగ్ పద్ధతితో తాము మలేరియా విభాగంలో సేవలు అందిస్తున్నామని మంత్రికి వివరించారు. అయితే తాజాగా నిబంధనల పేరిట మహిళా కార్మికులను తొలగిస్తామని అధికారులు చెబుతున్నారని కావున తమకు న్యాయం చేయాలని వీరంతా కోరారు. పురుషులతో పాటుగా తాము కూడా పూర్తిస్థాయిలో విధులు నిర్వహిస్తున్నామని మంత్రికి తెలియజేశారు. జి.వి.యం.సి. గుర్తింపు యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎం. ఆనందరావు మాట్లాడుతూ ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న 44 మంది మహిళా కార్మికులను యధాతథంగా కొనసాగించాలని గంటాకు విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఇందుకు మంత్రి గంటా కూడా సానుకూలంగా స్పందించారు. అవసరమైతే నిబంధనలు సడలించి మహిళా కార్మికులను కొనసాగే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జి.వి.యం.సి. గుర్తింపు యూనియన్ సలహాదారు గంట్ల శ్రీనుబాబు, కార్మిక నాయకులు కింతాడ శ్రీను, నీరజ, విజయలక్ష్మితో పాటు పెద్దఎత్తున మహిళలు హాజరయ్యారు. ముందు జాగ్రత్త చర్యగా మూడవ పట్టణ ఎ.ఎస్.ఎ. భద్రం సారథ్యంలో మంత్రి గంటా నివాసం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com